మత్తుపదార్థాలకు బానిస కావద్దు



-తొగుట సీఐ లతీఫ్

నవతెలంగాణ-కొండపాక : విద్యార్థి దశ జీవితానికి ఎంతో కీలకమైనదని మత్తు పదార్థాలకు బానిసగామారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని తొగుట సీఐ లతీఫ్ విద్యార్థులకు సూచించారు. కుక్కునూరు పల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీఐ దిశా నిర్దేశం చేశారు.మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని ఈ ప్రమాదం బారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని పేర్కొన్నారు. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాలకు బానిసై అనుకున్న లక్ష్యాలను సాధించ లేకపోతారన్నారు. చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యాన్ని చేరేంతవరకు కష్టపడి విద్యను సాధించాలన్నారు.ఈ సందర్భంగా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమస్త తెలుగు దినపత్రిక

మెదక్

గురువారం | 17 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ఎంఈఓను సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గుగులోతు రంగాని ధర్మసమాజ్ పార్టీ నాయకులు బుధవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కన్నపేట మండలంలో గిరిజన తండాలు, మారుమూల ప్రాంతాల్లో చదువుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం చేసే విధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పాఠశాలల పర్యవేక్షణ చేసి ప్రభుత్వ విద్య పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్, అక్కన్నపేట మండల అధ్యక్షులు వద్దురాల సతీష్, కోహెడ మండలాధ్యక్షుడు కట్ల అంజిబాబు, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు చెంచల ఎల్లన్న, మండల నాయకులు సుభాష్, రమేష్, పరశురాము, తదితరులు, పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్స్ ను, స్కాలర్షిప్సను వెంటనే విడుదల చేయాలనీ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలనీ కోరారు. రాష్ట్రంలో దాదాపు రూ.8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు గత మూడేళ్ల నుంచి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రయివేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి, దీక్షలు చేపట్టారన్నారు. ప్రయివేటు యజమాన్యాల కళాశాలలు బందు పెట్టడం వలన విద్యార్థులు అయోమయంలో పడుతున్నారన్నారనీ, ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్న భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి రాష్ట్రంలో ఉంది అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పేద విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ నాయకులు నవదీప్, సాయి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సు

- ఫ్యాషన్ డిజైనింగ్ పై ఇంటర్న్ షిప్



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రం లో గల ఆదర్శ పాఠశాలలోని విద్యా ర్థులకు వృత్తి విద్యా కోర్సులో భాగం గా ప్రిన్సిపాల్ స్లీవరాజు ఆదేశాల మేరకు ఫ్యాషన్ డిజైనింగ్ లో పది రోజులు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వృత్తివిద్య ఉపాధ్యాయురాలు కే. సోమలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు జగదేవపూర్లో అంబికా టైలరింగ్, ఎస్, వి, షాపింగ్ మాల్లో ట్రైనింగ్, ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫ్యాషన్ డిజైనింగ్ పై మెలుకువలు నేర్పించడం జరిగిందన్నారు. వృత్తివిద్యా నేర్చుకోవడం వల్ల నిజజీవితంలో విద్యార్థినికి స్వతహాగా ఎదిగేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎవరి మీద ఆధారపడకుండా జీవితంలో ఆర్థికంగా అభివృద్ధిని సాధించేందుకు తోడ్పడుతుంది అని తెలిపారు. ప్రతి విద్యార్థిని విద్యతో పాటు వృత్తి విద్య కోర్సులు నేర్చుకోవడం చాలా మంచిదని వారు తెలియజేశారు. ప్రభుత్వం ఈ మధ్యనే ప్రస్తుతం స్కిల్ ఇండియా పేరుతో ఒక యూనివర్సిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

డీఎస్సీ 2024 ద్వారా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-మర్కుక్

డీఎస్సీ 2024 ద్వారా మర్కుక్ మండలానికి నూతనంగా ముగ్గురు సెకండ్ ది గ్రేడ్ ఉపాధ్యాయులు, ఒక్కరు స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయులు బుధవారం విధల్లో చేరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ కు స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్ ఉపాధ్యాయులుగా బి.కవిత, ప్రాథమికోన్నత పాఠశాల పాతూరు ఉపాద్యాయులు గా శ్రీకాంత్, ప్రాథమిక పాఠశాల నరసన్నపేటకు ఉపాధ్యాయులు గా ప్రియాంక, ప్రాథమిక పాఠశాల యూసఫ్ ఖాన్ పల్లికి ఉపాద్యాయులుగా సంధ్యలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాంప్లెక్స్ పాఠశాలలో మర్కుక్, చేబర్తి విధులలో చేరారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడి ఫార్మ్, ప్రాన్ అప్లికేషన్స్, ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఫామ్స్ అందిస్తూ పీఆర్టీయూ మర్కుక్ మండల అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్ రాములు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు షాబుద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదిరెడ్డి, గణేష్, సీనియర్ నాయకులు రమణా రావు, మండల మహిళా కార్యదర్శి భూజాత, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు స్వామి, ఫౌసియా, సిద్దయ్య తదితరులున్నారు

పిడుగుపాటుకు కోడెద్దులు మృత్యువాత



నవతెలంగాణ-రాయపోల్

భారీ వర్షంతో పాటు పిడుగుపడటంతో రైతు కోడెద్దులు మృత్యువాత చెంది న సంఘటన దౌల్తాబాద్ మండలం ఇందు ప్రియాల్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గజ్వేల్ రాములు అనే రైతు ప్రతిరోజు మాదిరిగానే మంగళవారం రాత్రి తనకున్న పశువులను వ్యవసాయ పొలం వద్ద కట్టేసి ఉంచారు. బుధవారం తెల్లవారు జామున ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. వర్షంతో పాటు పిడుగు పడడంతో రెండు కోడెద్దుల పై పిడుగు పడటంతో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృత్యువాత చెందాయి. రైతుకు జీవానాధారమైన కోడెద్దులు మృత్యువాత చెందడంతో రైతు కన్నీరుమున్నీరు అవుతున్నాడు. రెండు ఎడ్ల మృత్యువాతతో రూ.లక్షకు పైగా నష్టం వాటిలిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. కాబట్టి ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

పల్లె వాగుకు చెక్ డ్యాం మంజూరు చేయాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరికి గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో పోల్కమ్మ చెరువు లోకి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మళ్లించేందుకు పల్లె వాగు అబ్బోల్ల చింతల వద్ద చెక్ డ్యాం మంజూరు చేయాలని జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డికి బుధవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పోల్కమ్మ చెరువు ఎండాకాలంలో పూర్తిగా ఎండిపోయి ఉంటుందని, బతుకమ్మలను మహిళలు అదే చెరువులో వేస్తారన్నారు. రుద్రాయపల్లి వాగు వద్ద చెక్ డ్యాం నిర్మించినట్లయితే పోల్కమ్మ చెరువులోకి గోదావరి జలాలు చేరుతాయని వెంటనే చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరారు. దీంతో కొమ్మూరి ప్రతాపరెడ్డి సానుకూలంగా స్పందించి చెక్ డ్యాం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

రామవరం పాఠశాలకు కొత్త పీఈటీ



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలం రామవరం ప్రభుత్వ పాఠశాలకు నూతన పీఈటీగా పత్తి రవి బుధవారం బాధ్యతలు తీసుకున్నారని గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత నాలుగు నెలల నుంచి వ్యాయామ ఉపాధ్యాయుడు లేక పిల్లలు ఆటల్లో వెనుకబడిపోయారని తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కాంగ్రెస్ పార్టీ నాయకులైన కనుకయ్య, శ్రీశైలం, నరేష్, సంపత్, మహేందర్ తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పొన్నం ప్రభాకర్ నూతన ఉపాధ్యాయుల నియామకాల్లో భాగంగా రామవరం పాఠశాలకు పీఈటీ నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

22న మండల ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 22 న నంగునూరు మండల ప్రత్యేక సమావేశం మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11.00 గం.లకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.లక్ష్మప్ప తెలిపారు. నంగునూరు మండలానికి చెందిన అధికారులు, ప్రత్యేక అధికారులు సమయానికి హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.సంబంధిత అధికారులు తమ శాఖలకు పూర్తి వివరాల నివేదికను ఈ నెల 18 లోగా 30 సెట్లు ఎంపీడీవో కార్యాల యంలో తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు.

నిజాంపేట పీహెచ్సీలో 24 గంటల సేవలందిస్తాం

- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- రూ.1.60కోట్లతో నిర్మించిన 30 పడకల ఆసుపత్రి భవన ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన నిజాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు పనిచేసే పీహెచ్సీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వైదారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మండల కేంద్రమైన నిజాంపేటలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఒక కోటి 60 లక్షలతో నిర్మించించిన 30 పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్కుమార్ సెట్కార్, నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిజాంపేట గ్రామం సంగారెడ్డి, నాందేడ్, అకోళ్ల, ఎస్ఎన్ఎ 161 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నదని.. ఈ ప్రాంతంలోని ప్రజలతోపాటు జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులకు నిత్యం వైద్యం అందుబాటులో ఉండాలని భావించి 30 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో కంటే లోపల, బయట రోగులు సంఖ్య 80 శాతం పెరిగిందన్నారు. జాతీయ రహదారిలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను లాక్ పాయింట్స్ను గుర్తించి పోలీస్ మరియు ట్రాన్స్పోర్ట్ వారి సహకారంతో అక్కడ అంబులెన్స్లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే నిజాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా ట్రామా సెంటర్ను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ సెట్కార్ నూతన నిజాంపేట మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లి కోరారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, డిఎంహెచ్ ఓ డాక్టర్ గాయత్రి దేవి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాజేశ్వర్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ సెట్కార్ తదితరులు పాల్గొన్నారు.



రీజనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్లో 'రెసోనెన్స్' విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-పటాన్చెరు

పటాన్చెరు సమీపంలోని 'రెసోనెన్స్' పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మక ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్ (ఐఓక్యూఎం) క్లియర్ చేసి రీజనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (ఆర్ఎంఓ) 2024కి అర్హత సాధించారు. ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్ని దేశంలోని గణిత ఉపాధ్యాయ సంఘం నిర్వహిస్తుంది. మండలంలోని రెసోనెన్స్' పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చంద్రరావు విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇది అపూర్వమైన విజయ మని.. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన మ్యాథ్స్ ఒలింపియాడ్లో ఒకే పాఠశాల నుంచి ఇంతమంది తమ విద్యార్థులు విజయం సాధించడం సంతోషకరమన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఐఐటీ, జేఈఈ, నీట్ ఫౌండేషన్ కోర్సులతో పాటు ఐఓక్యూఎం, ఐజేఎస్ఓ, ఎన్ఎస్ఈపీ, ఎన్ఎస్ఈబీ, ఎన్ఎస్ఈసీ, ఎన్ఎస్ఈఏ వంటి వివిధ జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్లలో వారి బోర్డ్ పరీక్ష తయారీకి అదనంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గత ఆరేళ్లుగా హైదరాబాద్లో 3800 పైగా విజయగాథలను రెసోనెన్స్ సృష్టించిందన్నారు. రెసోనెన్స్ ప్రస్తుతం 15,000 మంది పైగా విద్యార్థులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో వివిధ కోర్సులు చదువుతున్నారు.

డీటీసీపీ పర్మిషన్ లేకుండా నిర్మాణాలు



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మాదాపూర్ గ్రామ శివారులోని 101,102,103,104,105,125,126,127,128,129ల గల వెంచర్లో డీటీసీపీ పర్మిషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టారని.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయబ్ తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. అక్రమంగా నిర్మిస్తున్న విల్లాలను వెంటనే కూల్చివే యాలన్నారు. రైతుల నక్షబాటలో ఇల్లాలు నిర్మించడం చట్ట విరుద్ధమని, రైతుల పొలాలకు వెళ్ళేటువంటి నక్ష బాటను కబ్జా చేసిన రిధిర జెన్ వెంచర్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ఫిర్యాదు చేస్తున్నా గత ఏడాదిగా మొండి వైఖరి చూపిస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు నామమాత్రంగా నోటీసులకు పరిమితమవడం అనుమానాలకు తావి స్తోందన్నారు. అధికారులు కాసులకు ఆశపడి వెంచర్ యాజమాన్యాలకు సహకరిస్తున్నారని, నిర్మాణదారులకు కేవలం పేరుకే అధికారులు నోటీసులు పంపిస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణాల వ్యవహారంలో ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కె. రాజయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు



నవతెలంగాణ-జహీరాబాద్

గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న ఓ పాపకు సీఎం సహాయ నిధి ద్వారా సాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్రావు మానవత్వం చాటుకున్నారు. హగ్గేల్లి గ్రామానికి చెందిన గొల్ల విష్ణు, అనురాధ దంపతుల 14 నెలల పాప అన్వికా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ నిమ్స్ హాస్పటల్లో ఇటీవలే చేరింది. ఆ పాప ఆరోగ్య పరిస్థితి గురించి హుగ్గేల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు, పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణ ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్రావు వెంటనే స్పందించారు. తన అంగరక్షకుడిని కార్లో బాధిత కుటుంబ సభ్యుని పంపి.. వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,50,000 ఎల్ఓసి మంజూరు చేయించారు. కాగా ఎల్వోసీ పత్రాన్ని లబ్దిదారులకు అందించినట్లు తట్టు నారాయణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచేందర్, మాజీ ఎంపీటీసీ రాములు, దత్తు రెడ్డి, శంకర్ యాదవ్, మధు,కిష్ట రెడ్డి ,రాథోడ్ భీమ్ రావ్, షకీల్, ముఖీమ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తవారికి ఏకరూప దుస్తులు కష్టమే

- పాతవారికి ఇప్పుడిప్పుడే



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు అమలు చేయాలని ప్రభుత్వాలు భావిస్తున్న పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వల్లే సకాలంలో ఏకరూప దుస్తులు ప్రభుత్వ పాఠశాలలకు చేరడం లేదు. సిద్దిపేట జిల్లాలో పాత వారికే ఇప్పుడిప్పుడే చేరుతున్నాయి. జిల్లాలో ఒక వెయ్యి 105 పాఠశాలలు ఉండగా 1.5లక్షల మంది విద్యాభ్యాసం పొందుతున్నారు. గత ఏడాది వచ్చిన ఏకరూప దుస్తుల్లో కొంత తక్కువ రావడం వల్ల ఈసారి అవి వచ్చినట్లు ఆయా పాఠశాలల సమాచారం. ఈ విద్యా సంవత్సరంలో చేరిన కొత్త విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చే అవకాశం కనిపించడం లేదు. విద్యార్థుల చేరికను బట్టి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారికి సమాచారం అందిస్తారు. ఇవి వచ్చే ఏడాది దుస్తులు విద్యార్థులకు వచ్చే అవకాశం ఉంటుంది. ఒక గజ్వేల్ మండలంలోని 58 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 18,771 విద్యార్థులు విద్యాభ్యాసము అందుకుంటున్నారు. మండలంలో వివిధ పాఠశాలలో ఈ విద్యా ఏడాది 300 మంది చేరవచ్చని విద్యాధికారుల అంచనా దీన్ని బట్టి చూస్తే జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఎంతమంది ఈ ఏడాది చేరినారో చెప్పనక్కర్లేదు. ప్రతి మండలంలో 100 నుంచి 200 వరకు నూతన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో మొదటి తరగతి నుంచి పది తరగతిలలో చేరిన వారు ఉన్నారు. సుమారు నూతన విద్యార్థులు 5 వేల మంది విద్యార్థులు చేరినట్లు సమాచారం. వీరందరికీ ఏకరూప దుస్తులు లేనట్లు స్పష్టం అవుతుంది. వచ్చిన దుస్తులు సైతం విద్యార్థిని విద్యార్థులకు సైజులు కూడా సరిగా లేవని విద్యార్థులు తల్లిదండ్రులు చెబుతున్నారు. కొందరి దుస్తులకు జేబులు, మరికొందరు దుస్తులకు బటన్స్ సరిగా లేవని విద్యార్థుల నుంచి సమాచారం.

ఆలస్యమైన రావచ్చు

మండల విద్యాధికారి వై. కృష్ణ

గజ్వేల్ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు ఉన్నాయని కొత్త వారికి మాత్రం ఇంకా రాలేదు. ఆలస్యమైన రావచ్చు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయాము. విద్యార్థులకు అనుగుణంగా సైజులు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థులకు కూడా ఏకరూప దుస్తులు కొంత ఆలస్యమైన వచ్చే అవకాశం ఉంటుంది.

పెండింగ్ స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రయివేటు డిగ్రీ కళాశాల యజమాన్యాలు చేపట్టిన సమ్మెకు మద్దతుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎ స్యూ) ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించగా.. పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ.. కళాశాలల బంధువలన మధ్యతరగతి విద్యార్థుల చదువు ఆగమయ్య పరిస్థితి ఉన్నదన్నారు. కాబట్టి వెంటనే పెండింగ్ స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో విద్యార్థుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమాలు చేపట్టుతామని హెచ్చరించారు. అనంతరం డిగ్రీ కళాశాల యూనియన్ నాయకులు శోభన్ మాట్లాడుతూ.. స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ పైన ఆధారపడి ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులే ఎక్కువ శాతం చదువుతారన్నారు. అయితే ఒకపక్క స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లు ఉండడం.. మరోపక్క స్టాఫ్కు జీతాలు ఇవ్వలేక, బిల్డింగుల అద్దెలు కట్టలేక దాదాపుగా మూడేండ్ల నుంచి నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రూ.8500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాలను ఏకం చేసి పెద్దఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, డివిజన్ నాయకులు అనిల్, సిద్దేశ్వర్, సాత్విక, శివ, దినేష్, శ్రీకాంత్, హర్షిత్, అశ్విని, పల్లవి, రోషిని, శ్రీనిధి, మల్లేశ్వరి, డిగ్రీ కళాశాల నాయకులు శర్మ, అనిల్, అశోక్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సాఫ్ట్బాల్ సెలక్షన్స్ సెయింట్ మేరీస్ విద్యార్థులు



నవతెలంగాణ-గజ్వేల్రూరల్: జిల్లా సాఫ్ట్బాల్ సెలక్షన్లో సెయింట్ మేరీస్ విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని జిల్లా సాఫ్ట్బాల్ అధ్యక్షులు నీతి కైలాసం తెలిపారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్లో జిల్లా సాఫ్ట్బాల్ బాల బాలికల సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి 45 మంది బాలికలు, 40 మంది బాలురు ఈ సెలక్షన్లు పాల్గొన్నారన్నారు. ప్రతిభ కనబరిచిన 16 మంది బాలికలను, 16 మంది బాలురు ఎంపిక చేశారన్నారు. బాలికలు ఈనెల 18,19,20 తేదీల్లో వరంగల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. బాలురు తూప్రాన్లో జరిగే పోటీలలో పాల్గొంటారని, సిద్దిపేట జిల్లా సాఫ్ట్బాల్ అధ్యక్షులు నీతి కైలాసం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభా ఘనపరిచి విజయంతో తిరిగి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్బాల్ కార్యదర్శి రేణుక, పీఈటీలు వెంకటేష్, రమేష్ బాబు, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

పత్తాలేని పారిశుద్ధ్యం..



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల కేంద్రం నుంచి అన్నారం వెళ్లే ప్రధాన రహదారి పై చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పారిశుధ్యం అటకెక్కడంతో జిన్నారం-అన్నారం రహదారిపై ప్రయాణిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కనే గల చెత్తకుప్పలను వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం




- మిషన్ భగీరథ ప్రయత్నం

నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి ఏటా 10 టీఎంసీల నీటిని వినియోగించుకోవడం కోసం ఈ ప్రాజెక్టును నిర్మించారు. ప్రస్తుతా నికి గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజ కవర్గాలకు కొండపాక మీదుగా హైదరాబాద్ వెళ్తున్న హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ అండ్ స్టోరేజ్ బోర్డు(హెచ్ఎండబ్ల్యూఎస్బి) ఫేజ్-1 పథకం పైప్లైన్ గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ వద్ద రాజీవ్ రహదారి పక్కన లింక్ చేసి గజ్వేల్ మండలం కొమటిబండ గుట్ట పైన నిర్మించిన సంపులలోకి నీటిని మళ్లిస్తున్నారు. అక్కడి నుంచి ట్యాంకుల్లోకి నీటిని పంపింగ్ చేసి గ్రామాల్లోని ఇండ్లకు శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీటిని రోజూ సరఫరా చేస్తున్నారు.

872 గ్రామాలకు శుద్ధినీటి సరఫరా అందిస్తున్నారు.

సిద్దిపేట జిల్లాలోని తొమ్మిది మండలాల పరిధిలోని 221 గ్రామాలు, జనగామ జిల్లాలోని జనగాను, పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్, నియోజకవర్గాల్లోని 11 మండలాల పరిధిలోని 569 గ్రామాలు, సుర్యాపేట జిల్లాలోని తిరుమలగిరియుఎల్బి. పరిధిలోని రెండు మండలాల్లోని 47 గ్రామాలకు అదే విధంగా మహబూబాబాద్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో 35 గ్రామాలకు శుద్ధి చేసిన నీటిని ప్రతి రోజు సరఫరా చేస్తున్నారు. మొదటి విడతలో నాలుగు జిల్లాల పరిధిలోని 23 మండలాల్లో 872 గ్రామాలకు మల్లన్నసాగర్ నుంచి శుద్ధి చేసిన నీటిని అందిస్తు న్నారు.



1,922 గ్రామాలకు నీటి సరఫరా

కొమరవెల్లి మల్లన్న సాగర్ ప్రాజెక్టు వల్ల నిర్మించిన మంచినీటి ప్లాంట్ నిత్యం గ్రామీణ ప్రాంతాల్లో దహతి తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కొండపాక మండలం మంగోల్ వద్ద మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో నీటిని శుద్ధి చేసే ప్లాంట్ను నిర్మించారు. తెలంగాణలోని ఆయా జిల్లాలకు గోదావరి జలాలను సరఫరా చేసేందుకు రెండు చోట్ల ఒక మెగా సామర్థ్యం కలిగిన ఆరు మోటార్ల చొప్పున 12 మోటార్లను బిగించారు. ఇందులో ఒక్కచోట నాలుగు మోటార్లను వినియో గిస్తున్నారు. మిగతావి అదనంగా స్టాండ్ బై చేశారు. రూ1.212 కోట్లతో చేపట్టిన ప్లాంటుతో ఆరు జిల్లాలకు తాగునీటిని సరఫరా చేసే వీలుంటుంది. ఇక్కడి నుంచి మెదక్, జనగామ, భువన గిరి, సూర్యాపేట, దుబ్బాక, గజ్వేల్, పాలకు ర్తి, స్టేషన్ ఘన పూర్, ఆలేరు, మేడ్చల్, తుంగతుర్తి, నకిరేకల్, నర్సాపూర్ లోని 1,922 గ్రామా లకు రోజు నీటిని సరఫరా చేసే వీలుంటుంది. అంతేకాకుండా ప్రస్తుతం నీటి అవసరాలతో పాటు 2048 వరకు ఉండే తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ అతిపెద్ద మంచినీటి ప్లాంటను ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ ప్రాంతం ముందు చూపుతోనే చేపట్టిన ప్లాంట్తో వచ్చే తరాలకు మంచినీటి కష్టాలను శాశ్వతంగా పరిష్కారం గా నిర్మాణాలు చేపట్టింది.

సదాశివపేటలో వినాయకుడి విగ్రహం ధ్వంసం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని ప్రభుమందిర్ వద్ద హనుమాన్ ఆలయంలో వినాయకుడి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. విషయం తెలిసి సీఐ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కాగా అప్పటికే అక్కడికి వచ్చిన పలు రాజకీయ పార్టీ నాయకులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు.. దుండగులను శిక్షించాలని సీఐకి వినతిపత్రం అందజేశారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ




అడిషనల్ ఎస్పీ సంజీవరావు, డీఎస్పీ సత్తయ్యగౌడ్ హనుమాన్ మందిరాన్ని పరిశీలించారు. డీఎస్పీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. మన్యం మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు చెప్పారు. క్లూస్ టీం, అదేవిధంగా పోలీసు విభాగం, సీసీ కెమెరాలు అన్నింటిని పరిశీలించి సమగ్ర విచారణ జరిపి కేసు వివరాలు తెలుపుతామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు ఎవ్వరు కూడా ప్రోత్సహించకూడదని , దీనిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన

నవతెలంగాణ-సిర్గాపూర్



సిర్గాపూర్ మండలంలోని వాసర్ గ్రామ శివారులో సుమారు 25 ఎకరాలు విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, ఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలోని రైతువేదికలో వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాభవాని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, నాయకులు ఎం నరేందర్ రెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, మండలి తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు

మైనర్‌ను వేధిస్తున్న నిందితుల అరెస్టు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను తరచుగా వేధిస్తూ.. ఆ బాలిక తండ్రిపై దాడికి పాల్పడిన ఓ యువకుడు, అతనికి సహకరించిన ఇద్దరు వ్యక్తుల (తల్లి దండ్రులు) పై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ యువకుడు కొన్ని నెలలుగా ఓ మైనర్ బాలికను వేధిస్తున్నాడు. పలుమార్లు సర్ది చెప్పినా ఫలితం లేకుండా పోయింది. బాలిక తండ్రి హైదరాబాదులో ఉంటుండగా.. విజయదశమి పండుగ రోజున స్వగ్రామానికి వచ్చాడు. దాంతో అతడికి, నిందితుడి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో బాలిక తండ్రిపై నిందితుడితోపాటు అతని తల్లిదండ్రులు దాడి చేశారు. దాంతో బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్టు సీఐ చెప్పారు.



ఫర్టిలైజర్ దుకాణంలో ఏవో తనిఖీలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని షట్కార్, రామకృష్ణ ఫర్టిలైజర్ దుకాల్లో ఏఓ లావణ్య బుధవారం తనిఖీలు చేపట్టారు. ఆ దుకాణాల్లో విక్రయిస్తున్న మొక్కజొన్న విత్తనాల శాంపుల్స్ తీసుకొని హైదరాబాద్ ల్యాబ్‌కు టెస్టింగ్ నిమిత్తం పంపించినట్టు ఆమె తెలిపారు. ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు ప్రభుత్వ నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని సూచించారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలంలోని 132/33 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా నేడు(గురువారం) జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ దుర్గాప్రసాద్ తెలిపారు. నేటి ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 03:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంద న్నారు. కాబట్టి వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు విద్యుత్ అంతరాయనికి సహకరించాలని కోరారు. బొంతపల్లి ఏఈ రవీందర్, జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



పౌల్ట్రీ ఫారాన్ని పరిశీలించిన ఐకెపీ డీపీఎం

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల మహిళా సమైక్య సంఘాల అభివృద్ధి కోసం ఐకేపీ ద్వారా మహిళలు ప్రారంభించిన బ్యాంగిల్స్ స్టోర్‌ను, పౌల్ట్రీ, పారాణి సంగారెడ్డి డీపీఎం, నాన్ ఫామ్ డీపీఎం శ్రీనివాసులు ఏపీఎంతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సమైక్య సంఘం ద్వారా తీసుకున్న రుణాలతో వ్యాపారాలను నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి పొందాలని సూచించారు. వారి వెంట సీసీలు ఉన్నారు.



పోస్కో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సూర్‌రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పోస్కో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బగిలి సూరం రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధులు నిర్వహిస్తానన్నారు. తన నియామకానికి ప్రత్యేకంగా పరోక్షంగా సహకరించిన నాయకులకు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట్ పట్టణంలోని హనుమాన్ మందిరంలో గల వినాయకుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను 24 గంటల్లో అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాలు, బీజేపీ నాయకులు కలిసి నిరసన తెలుపుతూ సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చెన్నూరి రూపేష్‌ను కలిసి వినతి పత్ర అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ..దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే మున్సిపల్ కౌన్సిలర్ మాణిక్ రావ్, మల్లేశం, ద్వారకా రవి, శ్రీనివాస్, హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల గడ్డ జహీరాబాద్

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు
- ఏ సమస్య వచ్చినా ఎర్రజెండా వద్దకే ప్రజలు
- నిమ్జ్ భూ బాధితుల కోసం నాటి నుంచి అనేక ఉద్యమాలు
- ఈనెల 19, 20 తేదీల్లో జహీరాబాద్‌లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు
- ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) ఉద్యమాలపై ప్రత్యేక స్టోరీ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రాంతంలో ఏ చిన్న సమస్య వచ్చినా సీపీఐ(ఎం), దాని అనుబంధ సంఘాలు ప్రజాగొంతుకై నిలిచి సమరశీల పోరాటాలు చేపడుతున్నాయి. ఏండ్ల నుంచి ప్రజల పక్షాన ఎన్నో ఉద్యమాలను సీపీఐ(ఎం) నాయకులు చేపట్టారు. జహీరాబాద్‌లో పారిశ్రామిక అభివృద్ధి పేరుతో చేపట్టిన నిమ్జ్ ప్రాజెక్ట్‌లో ఎంతో మంది రైతులు సాగు భూములను పోగొట్టుకుని నిరాశ్రయులయ్యారు. వారికి నయానో భయానో ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వాలు ప్రయత్నించగా.. ఆ భూబాధితుల పక్షాన సీపీఐ(ఎం) ఎర్రజెండా ఉద్యమాలు చేసింది. బాధితులతో కలిసి కోర్టు వరకు వెళ్లింది. ఇలా స్థానికంగా ఏ సమస్య వచ్చినా సీపీఐ(ఎం), దాని అనుబంధ సంఘాలు ముందుండి ప్రజల కోసం పోరాడుతున్నాయి. దాంతో ప్రజలు కూడా ఎర్రజెండాను ఆదరిస్తున్నారు. ఈనేపథ్యంలో ఈనెల 19, 20 తేదీల్లో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా మహాసభలు జహీరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈ సభకు కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిస్తున్నారు.



జహీరాబాద్ నియోజకవర్గంలో నిమ్జ్(జాతీయ పెట్టుబడి సంస్థ)ను ఏర్పాటు చేసేందుకు నాటి యూపీఏ-2 ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కానీ అనంతరం ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో యూపీఏ ప్రభుత్వం అనుకున్న స్థాయిలో స్థానాలు సాధించలేదు. దాంతో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాతి క్రమంలో నిమ్జ్ ఏర్పాటుకు 2013 చట్టాన్ని కాకుండా అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లు భూ బాధితుల వద్ద భూములను తీసుకోవడం ప్రారంభించారు. దాంతో విసిగిపోయిన రైతులు సీపీఐ(ఎం), దాని అనుబంధ సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం అండతో గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని చేపట్టి విజయాన్ని సాధించారు. స్థానిక నాయకత్వం భూ బాధితుల పక్షాన పోరాడుతుండడం చూసి.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సైతం బాధితులకు అండగా జహీరాబాద్‌లో పాదయాత్ర చేపట్టారు.

నిమ్జ్ భూ బాధితులకు 2013 చట్ట ప్రకారం అసైన్డ్, పట్టా భూములు అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమాన నష్టపరిహారాన్ని ఇవ్వాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. అలాగే వారి ఇండ్ల నిర్మాణానికి స్థలంతో పాటు ఆర్థిక సాయం అందజేయాలని, ఏర్పాటవు తున్న పరిశ్రమల్లో బాధితులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళింది. గుళ్ళు, గోపురాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు అన్నింటినీ పున:నిర్మించి ఇవ్వాలన్న చట్టం అమలు చేసేందుకు సీపీఐ(ఎం), దాని అనుబంధ సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్య దర్శి బి. రామచంద్ర అనేక ఉద్యమాలు చేపట్టారు. చివరకీ సుప్రీంకోర్టు తలుపును తట్టి విజయాన్ని సాధించారు. 2016లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఝరాసంగం మం డలంలోని ఎల్గోయి, న్యాల్క ల్ మండలంలోని ముం గితా ండాల్లో పట్టా భూములకు రూ.5,65,000, అసైన్మెంట్ భూ ములకు



మాత్రం రూ.3,25,000 నుంచి రూ.4,00,000 నష్టపరిహారాన్ని అందజేసింది. అందుకు వ్యతిరేకంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు స్థానిక రైతులతో కలిసి వినతి పత్రాలు అందజేశారు. నిరసనలు సైతం చేపట్టి నా.. సమ స్యకు పరిష్కారం దొరకలేదు. విదిలేని పరిస్థితుల్లో 2018లో హైకోర్టులో కేసు వేశారు. కాగా 2013 భూసే కరణ చట్టాన్ని అమలు చేయాలని.. పంటలు పండించే రైతులకు ఎలాంటి ఆటంకాలు కల్పించొద్దని కోర్ట్ స్టే ఆర్డర్ ఇచ్చింది. స్టే ఆర్డర్ ఉండగానే భూములను స్వాధీనం చేసు కోవాలని రెవెన్యూ టీఎస్ఐఐసీ అధికారులు అనేక ప్రయ త్నాలు చేశారు.. అయినప్పటికీ వాటిని తిప్పి కొట్టడం కోసం ఐక్యంగా నిలబడి పోరాటం చేశారు. 2016 నుంచి నేటి వరకు ఆ భూములను రైతులే సాగు చేసుకుంటున్నాం"ని.. ఇది సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం సాధించిన మొదటి విజయం.

విధిలేని పరిస్థితుల్లో టిఎస్ఐఐసి అధికారులు రెండుసార్లు సీపీఐ(ఎం), అనుబంధ సంఘాలతో చర్చలు జరపగా.. ఎకరానికి రూ.15 లక్షలు ఇవ్వాలని, ఎకరానికి 120 గజాల ప్లాట్ ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పునరావాసం ఇవ్వాలని, డిమాండ్లు పెట్టడం జరిగింది.కానీ ఆ చర్చలు సఫలీకృతం కాలేదు. చివరికి ప్రస్తుత రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహతో రెండుసార్లు చర్చలు జరిగ్గా.. వారి ముందు కూడా అవే డిమాండ్స్ పెట్టారు.. అంతలోనే హైకోర్టులో తీర్పు రైతులకు అనుకూలంగా వచ్చింది. పట్టా భూములు కంటే తక్కువ ఇచ్చిన డబ్బులను ఇవ్వాలని, మొదటి సంవత్సరం 9శాతం మరుసటి సంవత్సరం నుండి 15శాతం లెక్కల ఇంట్రెస్ట్ చెల్లించాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది.ఈ తీర్పుతో నిమ్జ్ రైతుల పక్షాన సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం చేసిన పోరాట విజయం గురించి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

పునరావాసం కోసం వ్యవసాయ కూలీల పోరాటం

- రామచందర్, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

భూమిలేని కూలీలకు, భూములపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా పునరావాసం కల్పించాలని, తహసీల్దార్,ఆర్డీఓ, కార్యాలయం ముందు ధర్నాలు ఆందోళన చేసినా పాలకుల నుంచి స్పందన లేదు. దీనికి వ్యతిరేకంగా హైకోర్టులో కేసులు వేశాం. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు జిల్లా నాయకత్వం చుక్కా రాములు, బి.మల్లేశం మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డిలాంటి అనేకమంది పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులందరూ నిమ్జ్ రైతుల ఉద్యమానికి వివిధ రకాల్లో మద్దతు తెలిపారు. దాంతో ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది.

ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ బైక్స్‌ను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-సంగారెడ్డి

సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్, గ్లాండ్ ఫార్మా ఆధ్వర్యంలో జిల్లాలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి, అత్యవసర సమయంలో త్వరితగతిన స్పందించడానికి అధునాతన సాంకేతికత కలిగిన 10 ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ బైక్‌లను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ బైక్‌లను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టి ఈ సొసైటీ ద్వారా జిల్లా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ బైక్స్ పటాన్‌చెర్వు, సంగారెడ్డి, జహీరాబాద్ వంటి ప్రధాన పట్టణాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మెన్, జిల్లా ఎస్పీ ని, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, గ్లాండ్ ఫార్మా మేనేజింగ్ ట్రస్ట్ రఘురమణను మంత్రి సన్మానించారు. అనంతరం ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా ప్రజల రక్షణ, పరిశ్రమల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ, పరిశ్రమల సమన్వయంతో "సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ సొసైటీ ద్వారా పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల భద్రత కొరకు న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో గత నెలలో 'షీ-షటిల్' బస్సును



ప్రారంభించినట్టు చెప్పారు. మైగ్రేట్ లేబర్స్ పిల్లలకు, శారీరక అంగవైకల్యం ఉన్న వారికి ప్రత్యేక విధానం ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రధాన పట్టణాలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్‌బైక్‌లను ప్రారంభించడం జరిగిందని, ఈ బైక్‌లలో సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ రద్దీని నియంత్రిస్తామన్నారు. అత్యవసర సమయంలో సమాచారం అందిన వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించేందుకు వీలుగా ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, టీజీఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎస్ఎస్ఎస్‌సి జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, ఎస్ ఎస్ ఎస్ సి మెంబర్స్ ఆనంద్ రావ్, రమేష్, ఎ.వి. రావ్, రంజిత్ కిరణ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్స్ సుమన్, లాలూ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీతంలో సైబర్ సెక్యూరిటీ వారోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 24 వరకు 'సైబర్ సెక్యూరిటీ వారోత్సవం-2024'ను బెంగళూరులోని వేమన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహకారంతో నిర్వహించనున్నారు. బెంగళూరులోని సైబర్ సెక్యూరిటీ ఎస్టీసీ, ఐ ట్రిపుల్ ఈ కంప్యూటర్ సొసైటీల సౌజన్యంతో, వేగంగా అభివృద్ధి చెందు తున్న సైబర్ సెక్యూరిటీ రంగంలో విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ నిరంజన్ అప్పసామి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. అక్టోబర్ 21న ప్రారంభోత్స వేడుకతో ఆరంభమ వుతుందని, ఆ తరువాత హైదరాబాద్‌లోని హిటాచీ ఇండియాకు చెందిన విశాల్ కల్లా 'సైబర్ భద్రతా చర్యలు: డిజిటల్ యుగం కోసం పరిశ్రమ అంతర్దృష్టులు, పరిష్కారాలు' అనే అంశంపై స్ఫూర్తిదాయక కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. అదే సమయంలో, గురురాజ్ దేశ్-పాండే వేమన ఇన్-స్టిట్యూట్లో 'చిన్న బగ్‌ల నుంచి ప్రధాన ఉల్లంఘనల వరకు: సైబర్ దాడి కథనాలు' అనే అంశంపై ప్రసంగించి, వాస్తవ ప్రపంచ సైబర్ సెక్యూరిటీ సవాళ్లపై లోతైన అవగాహనను కల్పిస్తారన్నారు. అదే రోజు మధ్యాహ్నం 'బిగ్ సైబర్ ఇన్ఫర్మేటిక్స్'పై ఫోరెన్సిక్ కార్యశాలను ప్రొఫెసర్ ఎస్.దిలీప్ నిర్వహిస్తారని డాక్టర్ నిరంజన్ తెలియజేశారు.అక్టోబర్ 22న, 'సెక్యూర్ ఐడియాథాన్' పేరిట పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు పురస్కారాలను అందజేస్తారని, దీనికి ఎటు వంటి రుసుము లేదని, అయితే పేర్ల నమోదు తప్పనిసరన్నారు. ఇక ఈ వారోత్సవాలకే తల మానికం లాంటి 'సెక్యూర్ హాక్' పేరిట 24 గంటల హ్యాకథాన్ అక్టోబర్ 23న ఉదయం 10 గంటలకు ప్రారంభమై, తర్వాతిరోజు రాత్రి 12 గంట లకు ముగుస్తుందన్నారు. విజేతలకు ఆకర్షణీయమైన నగదు పురస్కారాలుంటాయని, ఐ ట్రిపుల్ ఈ జట్లకు నామ మాత్రపు (రూ.70) రుసుము, ఇతరులు రూ.100 చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సైబర్ భద్రత సంక్లిష్టతలపై అవగాహన ఏర్పరచడానికి, తరువాతి తరం సైబర్ సెక్యూరిటీ నిపుణులను ప్రేరేపి ంచడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను విద్యార్థులకు సమకూర్చడం లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నట్టు డాక్టర్ నిరం జన్ వివరించారు. ఆసక్తి గలవారు తమ పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం https://linktr.ee/homepage.cyber-week లింక్‌ను సందర్శించాలని, లేదా 81230 33210ను సంప్రదించాలని సూచించారు.

కొండ లక్ష్మణ్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిధిలో గల గొల్లగూడెం మరియు సదాశివపేట బైపాస్ జంక్షన్ వద్ద ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లెటర్ ప్యాడ్‌తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు శివరాజ్ పాటిల్, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, సదాశివపేట చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ బుధవారం అందజేశారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సదాశివపేట పురపాలక సంఘం గౌరవ కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. ఆ స్థలాన్ని సదాశివపేట మున్సిపల్ కమిషనర్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పరిశీలించారు.

కల్లుగీత కార్మిక వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-మునిపల్లి

హైదరాబాద్‌లోని సుందరయ్య కళానిలయంలో రేపు(శుక్రవారం) జరిగే కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో గౌడ సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. వార్షికోత్సవాల సందర్భంగా తెలంగాణలో పదేండ్ల ప్రయాణం - కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశంపై రాష్ట్ర సెమినార్ నిర్వహిస్తుట్టు తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్, బీసీ కమిషన్ సభ్యులు రంగు బాలలక్ష్మి, టాడి కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్ మరియు వివిధ గౌడ కల్లుగీత సంఘాల నాయకులు హాజరవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పదేండ్ల కాలంలో కల్లుగీత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం సంఘం కృషి చేసిందన్నారు. ఈ సెమినార్‌లో రూపొందిస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో పదేండ్ల ప్రయాణం పుస్తకావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికి సంగారెడ్డి జిల్లాలోని గౌడ సోదరులు శ్రేయోభిలాషులు, గీత కార్మికుల పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల సంఘం నాయకులు అశోక్ గౌడ్, లింగం గౌడ్, దుర్గయ్య గౌడ్, దస్తగిరి గౌడ్, సుభాష్ గౌడ్, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫసల్వాదిలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల రాజేందర్‌నగర్ వారు సంగారెడ్డి మండలంలోని ఫసల్వాది గ్రామంలో రాష్ట్రీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆఫీసర్ డాక్టర్ జె సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాలంటీర్‌లు 'నేను కాదు.. మనం' అనే భావనను పెంపొందించుకోవాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం పాల్గొని మాట్లాడుతూ.. వ్యవసాయ శాస్త్రవేత్తలు వాలంటీర్లు వారి జ్ఞానాన్ని రైతులతో పంచుకొంటూ.. గ్రామ అభివృద్ధిని రైతులకు అవగాహనను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో



జిల్లా వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్, ఏడీఏ వెంకటలక్ష్మి, ఎన్ఎస్ఎస్ మోటివేషన్ స్పీకర్ కె.రవితేజ, పాల్గొని వాలంటీర్లను ఉత్తేజపరిచారు. వ్యవసాయ కళాశాల రాజేందర్ నగర్ అసోసియేట్ డీన్ ఎడి డాక్టర్ నరేందర్ రెడ్డి, 132 వాలంటీర్లు, ఏడుమంది ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

రైతులతో చెరకు శాస్త్రవేత్తల ముఖాముఖి

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని మనీఆర్‌పల్లి గ్రామంలో వీఎస్ఐ వసంత్ దాదా షుగర్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన సైంటిస్ట్ డాక్టర్ మానే రైతులతో బుధవారం ముఖాముఖి ఏర్పాటు చేశారు. చెరుకు రకాలు, ఎరువుల యాజమాన్యం, డ్రిప్పు నిర్వాహన మొదలగు వాటిపై వివరించారు. కలుపు నివారణ చేసే దశలో మరియు ప్రకృతి గురించి వివరాలు తెలిపారు. జహీరాబాద్‌లో చెరకు సరాసరి ఎకరాకు 30 టన్నుల దిగుబడి వస్తుందని.. దానిని ఎకరాకు 60 టన్నులు నుండి 70 టన్నులు పెంచుకోవడానికి సలహాలు తెలియజేశారు. గోదావరి గంగా ఎండి సచిన్ గోయల్ ఫ్యాక్టరీకి సంబంధించిన హార్వెస్టింగ్ ట్రాన్స్పోర్ట్ పేమెంట్ సంబంధించిన వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం రవీందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ ఉపేందర్ రెడ్డి, రైతులు రమేష్, లక్ష్మారెడ్డి, నాగేష్, ఎక్స్ సర్పంచ్లు ఖదీర్, నర్సప్ప, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏకపక్షంగా ఇందిరమ్మ గ్రామ కమిటీల ఎంపిక





నవతెలంగాణ-జహీరాబాద్, సదాశివపేట, కోహిర్

మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలను ఏకపక్షంగా ఎంపిక చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. జహీరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ ఆధ్వర్యంలో, కోహిర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో, అలాగే సదాశివపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీఓలకు వేర్వేరుగా బుధవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడో కంటికి తెలియకుండా గ్రామ పంచాయతీల్లో ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించకుండానే ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు చేయడం సరికాదన్నారు. కమిటీల నియామకంపై ఎంపీడీవో ఏకపక్ష ధోరణి సరికాదన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీలను రద్దుచేసి గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో కొత్త ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమిస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్‌లో ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మచెందర్ మాజీ



ఎంపీటీసీలు బస్వరాజు, రాములు,ప్రేమ్ బానోత్ మాజీ సర్పంచులు చిన్న పటేల్, జగదీశ్వర్, విజయ్ మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎస్టీ సెల్ హీరు రాథోడ్, బీసీ సెల్ అమిత్ కుమార్, సదాశివపేటలో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల అంజనేయులు, సుధాకర్, దశరథ్, అశోక్, నరేష్ గౌడ్, రాములు, పాండు నాయక్, విట్టల్ రెడ్డి, సురేరెడ్డి, చోటుమియా తదితరులు పాల్గొన్నారు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కమలాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల నుంచి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే తాము పండించిన పంటలను విక్రయించుకోవాలన్నారు. రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు నారా గౌడ్, కుంట్ల రాములు, సంగమేశ్వర్, సుభాష్ గౌడ్, అంజిరెడ్డి, రాములు, శ్రీనివాస్, యాదగిరి పెరుమాండ్ల గౌడ్, ఐకేపీ ఏపీఎం గోపాల్ మండల మహిళా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
గురువారం | 17 అక్టోబర్ 2024 | www.navatelangana.com

నవతెలంగాణ కథనానికి స్పందన

నూతనంగా ముగ్గురు టీచర్ల నియమాకం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీచర్ల కొరత ఉందని నెల రోజుల క్రితం నవతెలంగాణలో వచ్చిన వార్త కథనానికి స్పందనగా రాష్ట్ర ప్రభుత్వము ముగ్గురు టీచర్లను నియమించడం జరిగింది. డీఎస్సీలో సెలక్షన్ అయిన ముగ్గురు టీచర్లను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అరుణ మాట్లాడుతూ దాదాపు 5 నెలల నుంచి పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న మాట వాస్తవమని నూతన ఉపాధ్యాయులను నియమించిన ప్రభుత్వానికి డీఈవో, ఎంఈఓ,లకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు రావడంతో విద్యార్థులకు బోధన సులభతరమవుతుందన్నారు. నూతన ఉపాధ్యాయులుగా బాజే రాజేందర్, నేరెళ్ల శ్రీనివాసు, జేల్లా శ్రీకాంత్ గౌడ్‌లు బుధవారం జైనింగ్ రిపోర్టు ఇవ్వడం జరిగింది.

ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

నవతెలంగాణ-చేగుంట

మండలంలోని 16 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం లక్ష్మి నరసమ్మ బుధవారం తెలిపారు. ప్రతి రైతు ఆరుగాలం పండించిన పంటను దళారి చేతిలో పెట్టి మోసపోద్దని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. అక్టోబర్ నెల 17వ తేదీ నుంచి ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎమ్మెల్సీ కేటాయించినందుకు హర్షం

నవతెలంగాణ-పాపన్నపేట

గవర్నర్ కోటాలో బాబు సింగ్ మహారాజ్‌కు ఎమ్మెల్సీ పదవిని కేటాయించినందుకు బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుల్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో రాజు నాయక్ బంజారా సేవాలాల్ సంఘం సమాచార కార్యదర్శి జిల్లా నాయకులు రాజునాయక్, సక్రు నాయక్, గోపాల్ నాయక్, సర్దార్ నాయక్, అమ్రు నాయక్ తదితరులు ఉన్నారు.

రైతు కష్టం దళారుల పాలు కావద్దు

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-పాపన్నపేట

రైతుల కష్టం దళారుల కావద్దనే ఉద్దేశ్యంతో ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని శానాయపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులకు తమ ధాన్యాన్ని అమ్మవద్దని సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ చందన, ప్రశాంత్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ రావు, డీపీఎం మోహన్, డీఎం సివిల్ సప్లయిస్ హరిక్రిష్ణ, డీఎస్సీ సురేష్ రెడ్డి, వెలుగు ఏపీఎం సాయిలు, కొత్తపల్లి ఎఫ్ఈఎస్ చైర్మన్ త్యార్ల రమేష్, మాజీ జెడ్పీటీసీ మల్లప్ప, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

19న హైకోర్టు జడ్జి పర్యటన

నవతెలంగాణ-మెదక్

హై కోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి ఈ నెల 19వ తేదిన మెదక్ జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా జడ్జి లక్ష్మీ శారద తెలిపారు. హైకోర్టు జడ్జి పర్యటన సందర్భంగా కోర్టు సెమినార్ హాల్లో బుధవారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైకోర్టు జడ్జి ఈనెల 19న మెదక్ జిల్లాలోని ఏడుపాయల దుర్గామాతను దర్శనం చేసుకొని అనంతరం అల్లాదుర్గంలో ఏర్పాటు చేసిన జిల్లా కోర్టు కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేయాలని, ఏలాంటి లోటుపాట్లురాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్డీఓ రమాదేవి, అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదలను మున్సిపాల్టీ చేయొద్దు

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలాన్ని మున్సిపాల్టీ చేయొద్దని మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు స్పష్టం చేస్తున్నారు. మండలాన్ని మున్సిపాల్టీ చేస్తున్నట్టు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో.. బుధ వారం వివిధ రాజకీయ పార్టీలతో కలిసి మండల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు త్వరలోనే వినతి పత్రాలను అందజేస్తామని వారు తెలిపారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మరో పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం గూడు కల్పించనున్నదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాల్లో ఇందిరమ్మ ఇండ్లు మరో పది రోజుల్లో అమలు కానున్నదని పేర్కొ న్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వగా రెండో ప్రాధాన్యతలో భూమి ఉన్నవారికి ఇండ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని వారు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలోని అసంపూర్తి నిర్మాణాల పూర్తి చేయడానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వివరించారనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితే ఏదైనా సాధ్యమే

నవతెలంగాణ-అక్కన్నపేట



విద్యార్థి దశలో కష్టపడే ప్రతి ఒక్కరూ జీవితంలో ఏదో ఒకటి తప్పకుండా సాధిస్తారని అక్కన్నపేట ఎస్ఐ విజయభాస్కర్ అన్నారు. బుధవారం మల్లంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలపై యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. దీనివల్ల ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని సూచించారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా వారిని పట్టుకోవడమే ఈ విభాగం ప్రత్యేకత అని, ఎవరైనా, మత్తు పదార్థాలు అమ్మినా, సేవించినా డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీటీఎన్ఎస్‌పై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్ : సీసీటీఎన్ఎస్ నూతన వర్షన్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పట్టు సాధించాలని అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి అన్నారు. బుధవారం ఆయన సీపీ ఆఫీస్‌లో రిసెప్షన్ సిబ్బందికి, టెక్ టీమ్ సిబ్బందికి నూతన వర్షన్ పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిసెప్షన్ సిబ్బంది, టెక్ టీమ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని, సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టులో ఏరోజుకారోజు డాటా ఎంట్రీ చేయాలని, మిస్సింగ్ కేసులలో ఫోటోలు ఏ రోజుకు ఆ రోజు అప్లోడ్ చేయాలని, బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సౌకర్యాలు కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లేశం



నవతెలంగాణ-మెదక్ టౌన్

జిల్లాలో కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి, ధాన్యం వచ్చే అంచనా ప్రకారం సౌకర్యాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు. జిల్లా కేంద్రమైన కేవలం కిషన్ భవనం సీపీఐ(ఎం) మెదక్ ఏరియా కమిటీ సమావేశం లచ్చ గౌడ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల లెక్కల ప్రకారం నాలుగు లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశారని అన్నారు. రైతులు వరి కోతలు ప్రారంభించినారు. రైతులకు గోన సంచులు, పొల్లు మిషన్లు, టాపర్లు టెంట్లు, మంచినీళ్లు, హమాలి కార్మికులను అందుబాటులో ఉంచాలన్నాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో చివరి సమయంలో వడ్లను ట్రాన్స్ పోర్టు చేయకుండా ఆపారన్నారు. సీపీఐ(ఎం) నాయకుల చొరవతో రేగోడు, పాపన్నపేట, వెల్దుర్తి మండలాల్లో ట్రాన్స్ పోర్ట్ సమస్య పై ఆందోళన చేశామన్నారు. ఈ ఏడాది అలాంటి సమస్య రాకుండా అధికారులు కృషి చేయాలన్నారు. వడ్లు ఆరబెట్టడానికి యంత్రం వచ్చిందని, జిల్లాలో ప్రతి కొనుగోలు కేంద్రానికి ఆరబెట్టె యంత్రాన్ని సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మెదక్ ఏరియా కమిటీ కార్యదర్శి జిల్లా కేంద్రంలోని మార్కెట్ పరిధిలో నిర్మించిన భవనాన్ని వాడకంలోకి తీసుకురావాలని, సమీకృత మార్కెట్ యార్డ్ పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమీకృత మార్కెట్ భవనం పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.దేవయ్య, అజయ్ కుమార్, నాయకురాలు నాగమణి, బాల నర్సయ్య,పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

- తక్షణమే స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్



నవతెలంగాణ-మెదక్ టౌన్

గత పదేళ్ల నుంచి స్కాలర్షిప్‌లు, ఫీజు ఎంబర్స్మెంట్లు విడుదల చేయక ప్రభుత్వం ఇప్పటికి మొండి వైఖరి వహిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ అన్నారు. గత పది ఏళ్లలో రూ.8వేల కోట్ల పైగా స్కాలర్షిపులు, ఫీజు రీయంబర్స్మెంట్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు గురవుతున్నారని వాపోయారు. గత 8 ఏళ్లగా విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి కూడా మొండి వైఖరి వహిస్తున్నదన్నారు. ఈ మొండి వైఖరి విద్యార్థుల పట్ల ఒత్తిడిని చూపిం చడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని, వెంటనే రాష్ట్రంలో ఉన్నటు వంటి ఫీజు రీయింబర్స్మెంట్, పెండింగ్ బకాయిలు ఉన్నాయో వాటిని తక్షణమే విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో విద్యను ఉచితం చేయాలని ఎస్ఎఫ్ఐ ఎన్నో పోరాటాలు చేసిన కూడా ఎక్కడ కూడా విద్యను ఉచితం చేయట్లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో స్పష్టంగా విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, ఫీజ రియంబర్స్మెంట్ బకాయి లేకుండా చెల్లిస్తామని స్పష్టంగా చెప్పినప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నామన్నారు.

పిల్లల ప్రవర్తన బాధ్యత తల్లిదండ్రులదే

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- చేర్యాల ఎస్ఐ పీ. నీరేష్



నవతెలంగాణ-చేర్యాల

పాఠశాల, కళాశాలలకు వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రులదని చేర్యాల ఎస్ఐ పీ. నీరేష్ అన్నారు. చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాల గ్రామంలో మంగళవారం రాత్రి పోలీస్ కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలని, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మూఢనమ్మకాలను నమ్మవద్దని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారో గమనిస్తూ ఉండాలని కోరారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు సహకరించాలని అన్నారు. మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుగ్మతల గూర్చి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, ప్రకాష్, శైలజ, నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుడిదోమ నివారణ చర్యల పై రైతులకు అవగాహన

నవతెలంగాణ-నార్సింగి



మండలంలోని వరి పంటల్లో సుడిదోమను గుర్తించడం జరిగిందని నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో వరి పంటలను క్షేత్ర స్థాయిలో పర్యటన చేశామని, వరి పొలాల్లో సుడిదోమ ఆశించిందని, దాని నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించామని విజృంభణ తెలిపారు. సుడిదోమ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ తొలి దశలో ఎస్పేట్ ఎసిఫేట్ 75 ఎస్.పీ 1.5 గ్రా. లేదా ఇథపెన్‌ప్రాక్స్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. దోమల ఉధృతి అధికంగా ఉన్నప్పుడు డైనోటెప్యూరాన్ 0.4 గ్రా. లేదా బ్యుప్రొఫిజిన్ 1.6 మి.లీ లేదా పైమెట్రోజైన్ 0.60 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్‌తో పాటు ఎథిప్రోల్ 0.25గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. వీటితోపాటు బూప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా డీనోటెప్యూరాన్ 0.4 గ్రా.లు లేదా ఇమిడాక్లోప్రిడ్ ఎథిప్రోల్ 0.25 గ్రా లేదా పైమెట్రోజైం 0.6 గ్రా.లు లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 2.2 మి.లీ. తో పాటు డైక్లోరోవాస్ 1.0 మి.లీ / 1 లీ కలిపి మొక్క మొదళ్ళలో పిచికారి చేయాలని వివరించారు. పొలాల్లో ప్రతి 2 మీటర్లకు 20 సెంటీమీటర్ల కాలి బాటను వదలాలని రైతులకు అవగాహన కల్పించారు.

సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించినట్లు గజ్వేల్ అడిషనల్ సీఐ ముత్యంరాజు తెలిపారు. బుధవారం భాదితునికి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫోన్ అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన మహమ్మద్ ఖదీర్ గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో వెళుతుండగా ఫోను ఎక్కడో పడిపోయిందని పేర్కొన్నారు. ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్ వచ్చి పిర్యాదు ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగిందన్నారు. ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫోన్లు దొరికిన వెంటనే బాధితులకు ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

- సాహసం జిల్లా అధ్యక్షులు కానుగుల రమనకర్



నవతెలంగాణ-గజ్వేల్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని గజ్వేల్ పట్టణంలోని సామాజిక హక్కుల సంఘం(సాహసం) కానుగుల రమణాకర్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్వర్యంలో గత 3 సం"రాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబేర్స్మెంట్లు విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబేర్స్మెంట్ విడుదల చేయక గత ప్రభుత్వం విద్యార్థులను అనేక ఇబ్బందులు గురి చేసిందన్నారు. స్కాలర్షిప్ లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల ఆర్థిక భారంతో చదువుకు దూరం అయ్యారని అందుకే విద్యార్థి యువజన లోకం పార్టీ ప్రభుత్వాన్ని పక్కకు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చుకుందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా విద్యార్థులకు న్యాయం చేయట్లేదని తక్షణమే స్కాలర్షిప్, రియంబేర్స్మెంట్ విడుదల చేయకుంటే తిరిగి మరో విద్యార్థి ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ప్రభుత్వం రైతుల పాలిట శాపం

- ప్రారంభంకాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గౌరీ





నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని నోటితోటి తీయని మాటలు చెబుతూ నొసలు తోటి వెక్కిరించినట్టు ఉందని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక దళారుల కొమ్ము కాస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గౌరీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడారు. నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. గతంలో ఎక్కడెక్కడ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారో అక్కడికి రైతులు పండించిన వరి ధాన్యాలను తీసుకువచ్చి ఆరబెట్టే క్రమంలో అకస్మాత్తుగా వర్షం పడడంతో వరి ధాన్యం తడిసిపోయి ముద్దయిందన్నారు. రైతులు అయోమయానికి గురై బోరుమంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని దళారులు వచ్చి మా ఇష్టం వచ్చిన రేటు చెల్లిస్తామని నచ్చజెప్పి రైతును ముంచి కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నరేందర్, హమాలి సంఘం నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

చల్మెడ సర్పంచ్ సీటు ఎవరిని వరించినో...!

- నువ్వా నేనా అనే రీతిలో తీవ్ర పోటీ
- సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఆశావాహులు





నవతెలంగాణ-నిజాంపేట

స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు నిర్వహిస్తుందో అని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన కొందరు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వసుందోనని ఎదురుచూస్తున్నారు. తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మరొక్క ఒకసారి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాన్ని ఇంకా అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. గతంలో ఏ సర్పంచ్ చేయని అభివృద్ధిని చేసి చూపించాను అన్నారు. తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్ కూడా సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉండడానికి సుముఖంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఉప సర్పంచ్‌గా ఉంటూ నా వంతు కృషి చేసి గ్రామ ప్రజలకు చేరువ అయ్యానన్నారు. ఐదేళ్ల లో ఉప సర్పంచ్ గా ఉంటూ చల్మెడ గ్రామస్తులకు అనేక సేవలు అందించానని అందుకే గ్రామ ప్రజలు నాకు కూడా ఒకసారి అవకాశం ఇస్తారని అనుకుంటున్నాను అన్నారు. మాజీ సర్పంచ్ చెప్పెట ముత్యం రెడ్డి, లేదా ఆయన కుమారుడు సర్పంచ్ బరిలో నిలబడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని గ్రామస్తులు కొందరు చర్చించుకుంటున్నారు. గతంలో సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి పాటుపడడం కూడా జరిగిందని ఆయన సన్నిహితులు చెబుతున్నా రు. నంద్యాల బాల్రెడ్డి గత ఎన్నికలలో సర్పంచ్‌గా పోటీ చేసి ఓడిపోవడం జరిగిం దని ఇంకొకసారి సర్పంచ్‌గా పోటీ చేయడానికి సుము ఖంగా ఉన్నట్లు ఆయన వర్గీ యులు చెప్తున్నారు. ఎంపీ టీసీగా ఐదు ఏండ్లు గ్రామస్తులకు తన వంతు సేవలందించానని పేదలకు కూడా ఆర్థిక సాయం లాంటివి చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన తుమ్మల రమేష్ నిరుపేదలకు పుస్తే మట్టెలను, ఆర్థిక సాయం అందజేస్తూ పేద ప్రజలకు చేదోడువాదోడుగా అండగా ఉంటున్నానని తనకు కూడా ఒకసారి సర్పంచ్ అవకాశం కల్పించినట్లయితే గ్రామస్తుల అందరికీ అండగా ఉంటానని గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటనని తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ చల్మెడ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగాజరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

- లైన్స్ క్లబ్ అధ్యక్షులు బుర్కా నాగరాజు



నవతెలంగాణ-చేగుంట

నేటి ఉరుకుడు పరుగు జీవితాల్లో మనిషి తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడని ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు బుర్కా నాగరాజు అన్నారు. చేగుంట పట్టణ కేంద్రం మెదక్ రోడ్లో ఉన్న యశోద డయాగ్నొస్టిక్ సెంటర్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డయాబెటిక్ పర్మినెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా 13 మందికి డయాబెటిక్ పరీక్షలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ రజనకు రామచంద్రం, ట్రెజరర్ సతీ ష్, వరిగంటి నాగరాజ్, సూర్యప్రకాశ్, యశోద డయాగ్నొస్టిక్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు

మాసాయిపేట యాదగిరి మాదిగ బృందం



నవతెలంగాణ-వెల్దుర్తి: నిజామాబాద్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయడానికి బుధవారం మాసాయిపేట మండల కేంద్రం నుంచి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఖరిని ఎండగట్టడానికి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సమావేశంలో మాట్లాడతారన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి బయలుదేరుతున్నట్లు తెలిపారు.

సర్వీస్ కాపీలు అందజేసిన మండల విద్యాధికారి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండలంలో 27 నూతనంగా ఎస్జీటీ ఉపాధ్యాయులు. ఆరుగురు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు నియామకం అయినట్లు మండల విద్యాధికారి వెంకటేశం బుధవారం తెలిపారు. వీరికి ఆయా పాఠశాలల్లో విధులు నిర్వహించేందుకు వచ్చిన సర్వీస్ కాపీలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో ఇప్పటివరకు 20 మంది ఎస్జీటీలు ఉపాధ్యాయులు రిలీవ్ అయ్యారని వివరించారు.

ఇండోర్‌లో నాణ్యతమైన కుంకుమపువ్వు పంట

● డీఎక్స్ఎన్ ప్రతినిధి డాక్టర్ పవన్ దేశ్‌పాండే



నవతెలంగాణ-సిద్దిపేట

కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో మాత్రమే పండే కుంకుమపువ్వు పంట సిద్దిపేటలోనీ డీఎక్స్ఎన్ కంపెనీలో ఎలాంటి మందులు వాడకుండా ఇండోర్ విధానంలో నాణ్యమైన కుంకుమపువ్వును పండించినట్లు డీఎక్స్ఎన్ ప్రతినిధి డాక్టర్ పవన్ దేశ్ పాండే తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రస్తుతం కుంకుమపువ్వు నాణ్యత మునుపటిలాగా లేదనీ, కాశ్మీర్‌లో కూడా కుంకుమ సాగుకు పాలీ హౌస్‌లను ఉపయోగిస్తున్నారనీ, మంచి దిగుబడి కోసం పురుగుమందులు, ఎరువులు ఉపయోగిస్తారనీ తెలిపారు. కానీ డీఎక్స్ఎన్ వ్యవస్థాపకుడు, చైర్మెన్ డాటక్ డా.లిమ్ సియోవ్ జిన్ సూచనలతో కొత్త విషయాలపై పరిశోధనలు చేస్తూనే, పైలట్ ప్రాజెక్ట్‌గా సిద్దిపేటలో ఒక గదిలో కుంకుమపువ్వు పండే వాతావరణాన్ని ఏర్పాటు చేసి నాలుగు నెలల్లో పంట పండించినట్లు తెలిపారు. సహజ సిద్ధంగా పండిన కుంకుమ పంట మాదిరిగానే మంచి నాణ్యతతో పంట పండించినట్లు తెలిపారు. కాశ్మీర్ నుంచి తెచ్చిన విత్తనాల ద్వారానే పంట పండించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో హెచ్‌ఓడీ పవన్ రెడ్డి, ప్రతినిధులు చింగ్, గిరి, గౌతమ్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-సిద్దిపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చూడాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజ నర్సింహ సూచించి నట్లు కాంగ్రెస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. హైదరా బాదులోని గాంధీభవన్‌లో వారిని మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ సూచనతో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ నజ్జు, మధు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

● టీవీఏసీ జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్ర రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



నేడు ఎన్‌పీడీసీఎల్ వరంగల్ సీఎండీ ఆఫీస్ ముందు మహాధర్నని విజయవంతం చేయాలని టీవీఏసీ జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్ర రెడ్డి విద్యుత్ కార్మికులను కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ పోస్టుల్లో కన్వర్షన్ ఇచ్చిన తర్వాతనే కొత్త నోటిఫికేషన్లు వేయాలని, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ మహాధర్నాను విజయవంతం చేయలని కోరారు. ఆర్టిజన్లు 15 నుంచి 20 ఏండ్లుగా 24/7 విద్యుత్ కాంతులు వస్తున్నాయంటే ఈ రోజు ఆర్టిజన్ కార్మికుల కష్టంతోనేనని అన్నారు. పనిచేయడం వల్లనే నిరంతర విద్యుత్ సప్లై ఇవ్వగలుగుతున్నామని, ఆర్టిజన్ బతుకులు మారాలంటే ఆర్టిజన్లు అందరం వరంగల్ ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేసి, కన్వర్షన్ సాధిం చుకునేంతవరకు పోరాటం చేయాలన్నారు. వరంగల్ మహా ధర్నాన్నకు అత్య ధిక సంఖ్యలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భవిష్యత్తుకు వారధి యంగ్ ఇండియా పాఠశాల

నవతెలంగాణ-బెజ్జంకి



మానకొండూరు నియోజకవర్గంలోని విద్యార్థుల భవిష్యత్తుకు వారధి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలని కవ్వంపెల్లి యువ సేన వ్యవస్థాపకుడు కత్తి రమేష్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి శంకుస్థాపన చేయడం అభినందనయమని కత్తి రమేష్ కొనియాడారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మం జూరీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌గా నియమితులైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కేడం లింగమూర్తి ప్రమాణ స్వీకారం గురువారం మధ్యాహ్నం చేయనున్నారు. సిద్దిపేటలోని జిల్లా గ్రంథాలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారానికి రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు సమాచారం.

విద్యార్థులు చెడు ఆలోచనలకు తావియ్యకూడదు

● హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



చదువుకునే సమయంలో విద్యార్థులు ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని సిద్దార్థ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, అధ్యాపకులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగేల అధ్యాపకులు కృషి చేయాలి

● డీఐఈఓ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ- మిరుదొడ్డి



విద్యార్థుల్లో సృజనాత్మకతను పెం పొందిం చేలా అధ్యాపకులు కృషి చేయా లని డీఐఈఓ రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 శాతం ఉత్తీర్ణత సాధిం చేలా విద్యార్థులను ముందస్తు ప్రణాళికలతో సిద్ధం చేయాలని సూచించారు. ప్రయి వేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో మెరుగైన సదుపా యాలు కల్పిసు న్నామన్నారు. ప్రిన్సిపల్ శారద, అధ్యాపకులు రఘువీర్, కన్నయ్య పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలు

● విద్యార్థులను అభినందించిన హెచ్ఎం

నవతెలంగాణ-చేర్యాల



మహబూబ్ నగర్ జిల్లా నారాయణ పేట మండలం కోస్గిలో ఈ నెల 3 నుంచి 5 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరి చిన చేర్యాల పట్టణంలో గల ప్రెసెంటేషన్ స్కూల్ 9వ తరగతి బి.నాగచైతన్య, 8వ తరగతి సి హెచ్. ప్రీతి విద్యార్థినీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ లూర్డు మేరీ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యతను కల్పించే విద్యాసంస్థల్లో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు. మానసికంగా శారీరకంగా సమతుల్యం కలిగినప్పుడు మాత్రమే ఒక సంపూర్ణమైనటువంటి విద్యార్థిని ఉన్నత స్థితిలో చూడగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు రమేష్, నాగరాజు ఉపాధ్యాయ పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

● ఇద్దరికీ తీవ్ర గాయాలు

నవతెలంగాణ-దుబ్బాక


ఫైల్

ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండలం అందె గ్రామానికి చెందిన సుకూరి ఎల్లవ్వ -భాగయ్య దంపతులు. వీరిద్దరూ ఏపీ 28 బీఎల్ 6915 ఫ్యాషన్ ప్రో బైక్ పై మండల పరిధిలోని పెద్దచీకోడు గ్రామంలో ఓ ఫంక్షన్‌కు హాజరై స్వగ్రామం అందెకు బయల్దేరారు. పోతారం గ్రామానికి చెందిన గడీల శ్రీనివాస్ రెడ్డి ఏపీ 28 డీసీ 6067 ఫ్యాషన్ ప్రో బైక్ పై దుబ్బాక నుంచి పోతారం వెళ్తున్నాడు. ఈ క్రమంలో చీకోడు -దుబ్బాక రహదారిపై దుబ్బాక పట్టణ కేంద్రంలోని పాత ఎల్లమ్మ గుడి సమీపంలో వీరిద్దరి బైకులు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో సూకూరి బాగయ్య (50) అక్కడికక్కడే మృతి చెందాడు. బాగయ్య భార్య ఎల్లవ్వకు, గడీల శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరిని సిద్దిపేటలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించారు. శ్రీనివాస్ రెడ్డి పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై దుబ్బాక ఎస్ఐ గంగరాజును వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

లైన్ మెన్, ఫోర్ మెన్ పదమీ బాధ్యతలు

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని మర్కుక్ సెక్షన్ ఆఫీస్‌కు ఫోర్ మెన్ గా యాదగిరి, లైన్ మెన్‌గా మర్కుక్ విద్యుత్ ఏఈ సిదీర్ సమక్షంలో గొడుగు బాలరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని విద్యుత్ శాఖ విధులలో చేరిన ఉద్యోగుల మాట్లాడుతూ సెక్షన్ పరిధిలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

సర్పంచ్ సమరానికి సై అంటున్న అభ్యర్థులు

- గండిపల్లిలో హోరాహోరీ పోటీ
- గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ విజయం
- ఈసారి కాంగ్రెస్ పట్టం కడతారా..?
- మళ్లీ బీఆర్ఎస్ కే జై కొడతారా.?





నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. ఇక మూడవ దఫాలో ప్రజలంతా ఏకధాటిగా కాంగ్రెస్‌కు పట్టం కట్టి బీఆర్ఎస్‌ను పడగొట్టారు. కానీ గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ హయాంలో స్థానిక సంస్థల నుంచి మొదలు అన్ని సీట్లు బీఆర్ఎస్‌కే దక్కాయి. ఈసారి కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి మెజారిటీ సీట్లు కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉంది. అక్కన్నపేట మండలంలోని గండిపల్లి గ్రామంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ పోటీలో ఎవరు విజయం సాధిస్తారు..ఆ వివరాలు ఏంటో చూద్దాం..

పోటీలో యువత:

గండిపల్లి గ్రామంలో దాదాపు 1050మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 500లకు పైగా ఉండగా, స్త్రీలు 550 ఉన్నారు. అయితే గండిపల్లి గ్రామంలో 2013లో జరిగినటు వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో నూకల రజిత సారయ్య గెలుపొం దారు. ఆ తర్వాత జరిగినటువంటి 2019 ఎలక్షన్స్ లో వంగపెల్లి సృజన సంపత్ బీఆర్ఎస్ నుంచి ఘన విజయం సాధించారు. ఈసారి కూడా అన్ని పార్టీల నుంచి అభ్యర్థులు వారి అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఎన్నికల బరిలో నిలవనున్నారు. ఇదే తరుణంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాధించింది. అంతేకాకుండా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి దక్కింది. కాబట్టి స్థానిక సంస్థల ఎలక్షన్స్‌లో పోటీ చేయడానికి ఎంతోమంది అభ్యర్థులు ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారు. ఇక కాంగ్రెస్ నుంచి బంధారపు శ్రీనివాస్, బందారపు రాజయ్య, మహమ్మద్ సయ్యద్ రజాక్, బైరగోని శ్రీనివాస్, నూకల సారయ్య రజిత, చొక్కం గణేష్, ఇక బీజేపీ నుంచి మ్యాకల బాపురావు, పండగ రాజు, సంతోష్, ప్రధానంగా పోటీ చేయడానికి సన్నద్ధమ వుతున్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి తాజా మాజీ సర్పంచ్ సృజన సంపత్ పోటీలో ఉండే అవకాశం కనిపిస్తోంది. ఇక వీళ్లే కాకుండా మరి కొంతమంది యువకులు ఇండిపెండెంట్‌గా పోటీలో ఉండి వారి అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు.

రిజర్వేషన్లపై ఉత్కంఠ:

గండిపల్లి గ్రామంలో గత రెండు పర్యాయాలు జనరల్ మహిళలకు రిజర్వేషన్లు దక్కాయి. అయితే ఈసారి కులగణన చేపట్టి ఎలక్షన్స్ చేయబోతు న్నారు. కాబట్టి ఆ రిజర్వేషన్లు మారే అవకాశం కనిపిస్తోంది. అయితే గండిపల్లి గ్రామంలో జనరల్ వచ్చినా, బీసీ వచ్చినా పోటీ చేయడానికి అభ్యర్థులు ఇప్పటినుంచే సన్నాహాలు మొదలుపెట్టి ప్రజల్లో తిరుగుతున్నారు. మరి ఈ పోటీలో ప్రజల మనసు గెలుచుకునేది ఎవరో ముందు ముందు తెలుస్తోంది.

పోలీసులకు విధినిర్వహణలో ఆరోగ్యం ముఖ్యం

● ఆరోగ్య పరీక్షలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్



నవతెలంగాణ-నంగునూరు

పోలీసులకు విధినిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా పోలీస్ సిబ్బందికి వార్షిక ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని నంగునూరు మండలం రాజగోపాలపేట ప్రయిమరీ హెల్త్ సెంటర్‌లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి సహకారంతో ఇన్చార్జి డీఎంహెచ్వో ఆనంద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. నేటి నుంచి వారం రోజుల పాటు జిల్లాలో ఉన్న 26 పీహెచ్సీ సెంటర్లలో మొత్తం పోలీస్ సిబ్బంది1450, హోంగార్డు నుంచి అధికారుల వరకు అందరి బ్లడ్ షాంపిల్స్ సేకరించడం జరుగుతుం దన్నారు. 56 రకాల టెస్టులు నిర్వహించిన తర్వాత వారి వారి టెస్టు రిపోర్టును బట్టి డీఎంహెచ్వో, మెడికల్ అధికారు ల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నా రు. జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బంది అందరికీ హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందని, ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. టెస్టులు ఎక్కువ చేయించుకుని మందులు తక్కువ వాడుకోవాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి మూడు, ఆరు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు టెస్టులు చేయించుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా యోగా, వాకింగ్ రన్నింగ్ చేస్తూ ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నవారిది ఒక ప్రొఫైల్, వచ్చే రోజులలో అనారోగ్య బారిన పడే వారిది ఒక ప్రొఫైల్,అనారోగ్యంతో ఉండి చికిత్స పొందుతున్న వారిది ఒక ప్రొఫైల్ తయారుచేసి విడతల వారీగా పోలీస్ కుటుంబ సభ్యులకు కూడా టెస్టులు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టు పోలీస్ నోడల్ అధికారి ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పె క్టర్ విష్ణు ప్రసాద్, ఆర్ఎస్ఐ వెంకటరమణ ప్రతిరోజు మా నిటర్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, పోలీస్ అధికారులు సిబ్బంది శాంపిల్స్ ఇచ్చా రు. జిల్లా ఇన్చార్జి డీఎంహెచ్వో ఆనంద్ మాట్లాడుతూ ఇలాంటి ప్రాజెక్టు నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. పోలీస్ డిపార్మెంట్లో పని చేసే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రిపోర్ట్స్ వచ్చిన తర్వాత విడతలవారీగా అందరికీ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, డాక్టర్ రేవతి, డిప్యూటీ డిఎంహెచ్వో, డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో, డాక్టర్ సరిత మెడికల్ ఆఫీసర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, రాజేష్, పూర్ణచందర్, రాజగోపాల్ పేట ఎస్ఐ అసీఫ్, సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వైద్య సిబ్బంది, రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయొద్దు

● మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట



బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయొద్దని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ప్రజలకు సూచిం చారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటిం చారు. 31 వార్డులోని నాసార్‌పురలో చెత్త వాహనం సరైన సమయానికి రావడం లేదన్న ఫిర్యాదు మేరకు కమిషనర్ నేరుగా సంబంధిత ప్రాంతానికి వెళ్లి వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్, చెత్త వాహనం డ్రైవర్‌లని పిలిపించి, తప్పనిసరిగా ప్రతిరోజు చెత్త వాహనం సమయానికి రావాలని ఆదేశించారు. సమయానికి చెత్త వాహనం రాకపోవడం వలన గృహనివాసతులు ఇంట్లో వెలువడిన చెత్తను బహిరంగ ప్రదేశంలో వేసే అవకాశం ఉంటుందని, తప్పనిసరిగా ప్రతి ఇంటింటి చెత్త సేకరణ జరగాలన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో పారిశుద్ధ్య సమస్యల ఫిర్యాదు మేరకు కమిషనర్ వెళ్లి పరిశీలించడం జరిగింది. ఉరికి కాలువ నుంచి దుర్వాసన వస్తుందని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఇళ్ల వద్ద ఉన్న మురికి కాలువ లోని చెత్త, సిల్ట్ తొలగించి, మురికి కాలువల పైన ఉన్నటు వంటి స్లాబ్ నిర్మాణం వలన మురికి కాలువలో నిలువైనటు వంటి చెత్తను, సిల్ట్ ను తొలగించుటకు సమస్యగా ఉంటుం దని, స్లాబ్ నిర్మాణాలు తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్‌ని ఆదేశించారు. ఇంట్లో ఉన్న పేపర్లు, కవర్లను బహిరంగ ప్రాంతాల్లో వేయడం వలన అది గాలికి మురికి కాలువలో పడి నీటి సరఫరాకు సమస్యను కలిగిస్తాయని, ఇళ్లలో వెలు పడే చెత్తను బహిరంగ ప్రాంతాల్లో వేయకుండా, ఉదయాన్నే వచ్చే మున్సిపల్ వారి చెత్త వాహనానికి అందజేయాలని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. అనంతరం కుశాల్ నగర్‌లో ఇళ్ల మధ్యలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలు, చీదు తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు.

పాఠశాలలకు చేరుతున్న నూతన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-గజ్వేల్



ఇటీవల నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలకు చేరుకుంటున్నారు. దసరా సెలవులు ముగియటం తో బుధవారం గజ్వేల్ మండలంలో వివిధ పాఠశాలలకు ఏడు ఉపాధ్యాయ పోస్టులను కేటాయించగా వారంతా గజ్వేల్ మండల విద్యాధికారి వై. కృష్ణ ద్వారా రిపోర్టును పరిశీలన చేసుకొని వారి కేటాయించిన పాఠశాలకు వెళుతున్నారు. తొలి రోజు పాఠశాలకు వెళ్లి సంతకాలు చేయవలసి ఉంటుంది. ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు సైతం వారి రిపోర్టును అందించి రిజిస్టర్లు తొలి సంతకం నూతన ఉపాధ్యాయులు చేస్తున్నా రు. ఈ సందర్భంగా గజ్వేల్ మండల విద్యాధికారి వై కృష్ణ మాట్లాడుతూ గజ్వేల్ మండలంలో 42 టీచర్ పోస్టులు ఖాళీగా ఉండగా ఏడు పోస్టులను డీఎస్సీ ద్వారా కేటాయించి నట్లు తెలిపారు. మెరుగైన విద్యను అందించేందుకు ఉపా ధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఉన్నాయని వేసవికాలంలో ప్రభు త్వం పూర్తి చేసిందని చెప్పారు. విద్యార్థిని విద్యార్థులకు వారంలో మూడు రోజులు గుడ్లు ఇస్తుండగా రాగి జావాను కూడా అందిస్తున్నామని అన్నారు.

మహా సమ్మేళనం విజయవంతం చేయాలి

● ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహారాజ్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

నవంబర్ 3న జరిగే ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనం ను విజయవంతం చేయలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. బుధ వారం పట్టణ కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీ మొదటి మహా సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లా డుతూ పార్టీ ఆవిర్భవించి ఒక ఏడాది పూర్తి చేసుకున్నందున నవంబర్ 3వ తేదీన మొదటి ఆవిర్భావ మహా సమ్మేళనం చేసుకుంటు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పది వేల మంది హాజ రవుతారని అన్నారు. ఈ సభను బీసీ, ఎస్సీ, ఎస్టీ, డీఎఫ్‌సి, డీఎన్‌టి, రిలీజియన్ మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రవర్ణ, పెట్టుబడి దారి నిరంకుశత్వ పాలన కొనసాగిస్తుం దన్నారు. బీజేపీ మనువాదాన్ని, మత విద్వేషాలను పెంచి పోషిస్తూ దేశ ప్రజలను నిత్యం అజ్ఞానంలో, మూఢత్వంలోకి నేట్టుతుం దన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రజా సమస్య లపై నిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు లు చెంచల ఎల్లన్న, కొహెడ మండల అధ్యక్షులు కట్ల అంజి బాబు, అక్కన్నపెట్ మండల అధ్యక్షులు వొద్దిరాల సతీష్, బత్తుల అరుణ్ తేజ్, గున్నాలప్రవీన్, పారినది ప్రవీణ్, ముని గంటి శివ, చింతకింది కిరణ్ సాయి, హుస్నాబాద్ మండల నాయకులు మొలుగురి రాజశేఖర్ అందే కార్తిక్, వాటు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు బిడ్డలకు ప్రభుత్వం ఉద్యోగం

● ఒకే కుటుంబంలో అక్క, తమ్ముడికి ఉద్యోగం



నవతెలంగాణ-మిరుదొడ్డి

నిరుపేద కుటుంబంలో పుట్టి రైతు కుటుంబంలో ఇద్దరు అక్క తమ్ముడు లకు ఉద్యోగ రావడం గర్వకారణం ఉంది. నేడు కష్టపడి పని చేస్తే కానీ పండించిన పంట చేతికి అందుతుందనే గ్యారెంటీ లేదు. అయినా ఇద్దరు పిల్లలను చదవించడం పట్ల వారి తల్లిదండ్రులకు మెచ్చుకొనదగిన విషయం. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామానికి చెందిన రైతు జోగ్యారి బుచ్చవ్వ, బాలనర్సుల కుమారుడు చందు, కూతురు రాజేశ్వరి లు ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన అక్క, తమ్ముడు ఏఈ ఈ ఉద్యోగం సాధించడం సంతోషకరమని చెప్పవచ్చు. వీరిద్దరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవడం జరిగిందని తెలిపారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారిని అభినందించారు. వారికి ఉద్యోగ రావడం పట్ల గ్రామస్తులు తల్లిదండ్రులు తోటి మిత్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులైతున్న నాయకులు

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఇతర పార్టీల నాయకులు ఆకర్షితులైతున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. బుధవారం మల్లన్న సాగర్ పరిధిలోని బ్రాహ్మణ బంజరపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాసితులను అన్యాయం చేసిందని వారు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటున్నది వారు అన్నారు. కాంగ్రెస్ రైతు రుణమాఫీ చేయడంతో రైతులు సంతోషంగా ఉన్నారని రైతు భరోసా కూడా కొద్ది రోజుల్లోనే అమలు అవుతుందని వారు చెప్పారు. వివిధ పార్టీల నుంచి చేరిన నాయకులు ఆకుల శ్రీనివాస్, దూలం రాజు, అల్వాల కనకయ్య, నిమ్మ రాజు బాబు, చినబాబు, సత్తయ్య, పోతరాజు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువేసి ఆహ్వానం పలికారు. అనంతరం మల్లన్న సాగర్ కాలనీలో నివసిస్తున్న పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను వారు పంపిణీ చేశారు. మల్లన్న సాగర్ పరిధిలో నూతన ఉపాధ్యాయులగా నియామకమైన వారిని నర్సారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు అకారం యాదగిరి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సెమినార్‌కి ఎంపికైన హుస్నాబాద్ వాసి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



రాజస్థాన్‌లో జరిగే ఇండియన్ పొలిటికల్ సైన్స్ అంతర్జాతీయ సెమినార్‌కి పొలిటికల్ సైన్స్ పరిశోధక విద్యార్థి హుస్నాబాద్ వాసి కళ్లేపల్లి ప్రశాంత్ ఎంపికయ్యా రు. 61వ ఆల్ ఇండియా పొలిటికల్ సైన్స్ కాన్ఫరెన్స్, అంతర్జాతీయ సెమినార్ రాజస్థాన్ రాష్ట్రంలోని బికనీర్ లో గల మహారాజా గంగా సింగ్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 18, 19 తేదీల్లో షెడ్యూల్ ఖరారు అయినట్లు ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. విక్షిత్ భారత్ ఏ 2047 అంశం పై జరుగుతున్నా అంతర్జాతీయ సదస్సులో భారత దేశంలో ప్రజాస్వామ్య పోకడలు ప్రజల భాగస్వామ్యం ప్రజాస్వామ్య సంస్థల పని తీరు భారత ప్రజాస్వామ్య స్థితిగతులు, మానవ హక్కులు, పత్రిక స్వేచ్ఛ, శాసన వ్యవస్థ పని తీరు ప్రజాస్వామ్య అసంతృప్తులు వివిధ వర్గాల రాజకీయ భాగస్వామ్యం అల్ప సంఖ్యాకులను రాజకీయాలకు దూరం చేయడం వంటి అనేక అంశాల మీద పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. గత పదేండ్లల్లో భారత రాజకీయ వ్యవ స్థలో ప్రజాస్వామ్య సంస్థలు, రాజ్యాంగ వ్యవస్థలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య పరిరక్షణలో వాటి పాత్రను విమర్శనాత్మకంగా వివరించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థ స్థితి గతులను ప్రతిబింబించేలా ప్రశాంత్ పరిశోధన ఉందని ప్రొఫెసర్ వి రాంచంద్రం ,రాజనీతి శాస్త్ర విభాగపు అధ్యాపకులు సహా పరిశోధకలు అభినందించినట్లు తెలిపారు.

ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కృషి

నవతెలంగాణ-తొగుట



ప్రజల సంక్షేమం కోసం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామానికి చెందిన రేణుక రూ.12 వేలు, ఎల్లారెడ్డి పేట గ్రామానికి చెందిన రుక్సానాబీ రూ.8500 లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించామన్నారు. ప్రమాదంలో గాయపడి అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎం సహాయనిధి ద్వారా మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో లబ్దిదారులు, షాదుల్, రేపాక పెంటయ్య తదితరులు ఉన్నారు.

- గురువారం తొగుట మండలంలో ఎమ్మెల్యే పర్యటన.

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం మధ్యాహ్నం మండలంలో పర్యటించనున్నారని తెలిపారు. పెద్దమాసాన్ పల్లి, కాన్గల్ పాఠశాలల్లో క్రీడా దుస్తులు, కాన్గల్‌లో వైకుంఠరథం, ఫ్రీజర్లను ప్రారంభించనున్నారని చెప్పారు. తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అరకొర టీచర్ పోస్టులు మంజూరు

● ఖాళీలు 526 డీఎస్సీలో వచ్చినవి 256

నవతెలంగాణ-గజ్వేల్



ఇటీవల ప్రభుత్వం నూతన ఉపా ధ్యాయుల నియామకాలను చేపట్టింది. సిద్దిపేట జిల్లాకు అరకొర ఉపాధ్యాయ పోస్టులను కేటాయించింది. విద్యాభ్యా సం మెరుగుపడాలంటే ఏకా ఉపాధ్యా య పాఠశాలల లేకుండా చూడాలని ఉపాధ్యాయ సంఘాల లక్ష్యం. ప్రభుత్వం మాత్రం కేటాయించాము కదా అన్నట్లు ఉపాధ్యాయ పోస్టులను కేటాయించింది. సిద్దిపేట జిల్లాలో వివిధ కేటగిరిలో 526 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో ప్రస్తుత డీఎస్సీలో 256 పోస్టులను భర్తీకి కొత్త ఉపాధ్యాయులను కేటాయించింది. మరో 300 మంది ఉపాధ్యాయులు జిల్లాకు అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వం కేటాయించలేకపోయింది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్, తదితర సబ్జెక్టుల్లో చాలా ఖాళీగా ఉన్నాయి. జిల్లాకు మరిన్ని పోస్టులు కేటాయించేది ఉండేదని వివిధ ఉపాధ్యాయ సంఘాలు భావిస్తున్నాయి. జిల్లాలో వివిధ పాఠశాలలో 1. 5 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రస్తు తం ఉన్న ఉపాధ్యా యుల బదిలీలు ప్రమోషన్లు మూలంగా చాలా వరకు ఖాళీ అయ్యాయి. అరకొర పోస్టులు కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపేసుకుందని ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన చెందుతున్నాయి. ఉపాధ్యాయులను నియమించి విద్యాబోధన బలోపేతం చేసేలా చూడాలని భావిస్తున్నారు. గజ్వేల్ మండలంలో 58 ప్రభుత్వ పాఠశాలలో 42 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం డీఎస్సీలో ఏడు ఉపాధ్యాయ సీట్లనే ప్రభుత్వం భర్తీ చేసింది. ఇంకా 35 పోస్టులు ఖాళీగా ఉంటాయి. విద్యాబోధన ఎలా జరుగుతుందని స్థానిక ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు.

డయాలసిస్ సెంటర్‌కు మరో 5 పడకలు మంజూరు

- కిడ్నీ వ్యాధిగ్రస్థులు సద్వినియోగం చేసుకోవాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్ధిపేట డయాలసిస్ సెంటర్ కు మరో ఐదు పడకలు మంజూరు అయినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంతంలోని కిడ్నీ వ్యాధి గ్రస్థుల వ్యయప్రయాసలు దృష్టిలో పెట్టుకొని, హైదరాబాద్ తరవాత సిద్దిపేటలోనే తొలి డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేసుకున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో నగరాలకు పరిమితం అయిన ఈ డయాలసిస్ సెంటర్, రాష్ట్రం ఏర్పడినక తొలి డయాలసిస్ సెంటర్ 5 పడకలతో సిద్దిపేట లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. తరవాత రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో డయాలసిస్ సేవలు అందుబాటులో కి తెచ్చామన్నారు. ఇలాంటి వ్యాధితో బాధపడుతున్న వారు ఎంతో మంది లక్షలు ఖర్చు పెట్టిన నయం కానీ వ్యాధి, కానీ ఉచితంగా నయం అయ్యే విధంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలుర సముదాయం నందు మైక్రో బయాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అధ్యాపకురాలు టీ .లావణ్య ప్రపంచ ఆహార దినోత్సవం జరిపారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ప్రిన్సిపల్ నిక్హత్ అంజుం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆహారం విలువ తెలుసుకుని ఆహారాన్ని దుర్వినియోగం చేయకూడదని, పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని కోరారు. డాక్టర్ భవాని మాట్లాడుతూ కోటి విద్యలు కోటి కొరకే అని అటువంటి ఆహారం భగవంతుని స్వరూపం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతి రావు , ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు కవిత, మార్కండేయ, రామచంద్రం, జ్యోతి, అలివేలు, పద్మ మహేందర్ ,మహేందర్ రెడ్డి, నరేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమకారుడికి అరుదైన గౌరవం

- విద్యార్థి దశ నుంచే పోరుబాట
- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం.
- క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీలో గుర్తింపు.
- నేడు సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా బాధితులు స్వీకరించనున్న కేడెం లింగమూర్తి.

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్, రాయపోల్

విద్యార్థి దశ నుంచే పోరుబాట పట్టి దళిత బహుజనుల సమస్యలపై విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేస్తూ హుస్నాబాద్ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకులు కేడం లింగమూర్తి. విద్యార్థి నాయకుడిగా మొదలుకొని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అంచలంచలుగా ఎదిగి నేడు సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మెన్‌గా పదవి బాధ్యతలు చేపట్టబోతున్న కేడెం లింగమూర్తి ప్రస్థానం. కేడం ఎంకమ్మ-లక్ష్మయ్య దంపతులకు నలుగురి సంతానంలో మూడ వ సంతానంగా 10 అక్టోబర్ 1964 కేడం లింగమూర్తి జన్మించాడు. డిగ్రీ బిఏ పూర్తి చేశాడు. వీరి సొంత గ్రామం పోచమ్మ వాడ, హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట.

వివిధ స్థాయిలో చేపట్టిన బాధ్యతలు

కాంగ్రెస్‌లో 31 అక్టోబర్ 1984 చేరాడు. 1980-81 లో హస్నాబాద్ హైస్కూల్ స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్, యూత్ కాంగ్రెస్ ఇందుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,1985 కాంగ్రెస్ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ శతజయంతి ఉత్సవాలలో తన వంతు పాత్ర పోషించాడు.

- 1988 గుంటూరు జిల్లా సూర్యలంకలో కాంగ్రెస్ రాజకీయ శిక్షణ శిబిరంలో 10 రోజుల శిక్షణ తీసుకోవడం జరిగింది.
- 1990 తిరుపతిలో జరిగిన ప్లీనరీ సభకు ట్రేన్డ్ కాంగ్రెస్ కార్యకర్తగా కమిటీకి అధ్యక్షులుగా పనిచేయడం జరిగింది.
- 1989-90 నుంచి నియోజకవర్గ (ఏసీడీపీ) అసెంబ్లీ కాన్సెన్సీ డెవలప్మెంట్ ఫండ్ మెంబర్ గా పనిచేయడం జరిగింది.
- 1991 లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గా పనిచేశారు.
- 1991 నుంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా 2006 వరకు పనిచేశారు.
- 2000 ఏడాది నుంచి 2016 వరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కొనసాగారు. 2006 నుంచి నాలుగు పర్యాయాలు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగారు.

2006 నుంచి 2011 వరకు హుస్నాబాద్ సర్పంచ్‌గా పనిచేశారు. 2007 నుంచి నేటి వరకు బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2018 నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్లీనరీ సమావేశాలు తిరుపతి, కలకత్త, సూరజ్, కుండు, ఢిల్లీ, బొంబాయిలలో జరిగిన జాతీయ స్థాయి సమావేశాలకుహాజరైనారు. కాంగ్రెస్‌లో లింగమూర్తి చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం 10 అక్టోబర్ 2024 రోజున సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గా ప్రకటించారు. 17 అక్టోబర్ 2024 రోజున పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు

హుస్నాబాద్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో లింగమూర్తి ఎంతో కృషి చేశారు. అలాగే హుస్నాబాద్‌లో అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శించడంలో తన వంతు సహాయ సహకారాలు అందించిన వ్యక్తిగా నిలిచారు. 1988 లో అంబేద్కర్ హమాలి సంఘం గౌరవాధ్యక్షులుగా, 1989 లో అంబేద్కర్ తాపీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులుగా 2023 లో హుస్నాబాద్ ఎలక్ట్రిషన్, ప్లంబర్ సంఘాల గౌరవాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2018 లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా పనిచేశారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటు జరిగినప్పుడు కరీంనగర్ జిల్లాలోనే హుస్నాబాద్ కొనసాగించాలని, హుస్నాబాద్‌ను రెవెన్యూ డివిజన్ ఏర్పరచాలని ఉద్యమం చేశారు. హుస్నాబాద్ ఆర్టీసీ బస్ డిపో ఎత్తేవేసినప్పుడు తిరిగి తీసుకువచ్చే కార్యక్రమంలో క్రియాశీలక పాత్ర పోషించడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి బస్సు యాత్ర పాదయాత్రల సందర్భంగా హుస్నాబాద్ అభివృద్ధి కోసం ఎన్నో ఆర్జీలు పెట్టిన నిస్వార్ధ సేవకుడు కేడం లింగమూర్తి.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక రకాల ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించిన నాయకుడిగా హుస్నాబాద్ ప్రాంతంలో నిలిచారు. చిద్రమవుతున్న రైతుల బతుకులు బాగుపడాలంటే మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్‌లో రిజర్వాయర్ కట్టాలని 2007 లో ఎన్టీపీసీ బహిరంగ సభకు వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని అతిథి గృహంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వైయస్సార్ తప్పకుండా చేద్దామని మాట ఇచ్చారు. ముల్కనూర్ సొసైటీ బ్యాంక్ 50 ఏండ్ల ఉత్సవాలకు వచ్చినప్పుడు 100 మీటర్ల బ్యానర్ తో అపర భగీరథుడు అని ఊరేగింపు నిర్వహిస్తే వైయస్సార్ దగ్గరకు పిలుచుకొని అభినందించాడు. అదే వేదికలో గౌరవెల్లి, గండి పల్లి రిజర్వాయర్ ను ఇస్తున్నానని ప్రకటన చేయడం జరిగింది. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టు ముంపు బాధితుల పక్షాన ధర్నాలు అరెస్టులు కోర్టు కేసులలో తనదైన శైలిలో పేదల కోసం తన వంతు పాత్ర పరిపూర్ణంగా పోషించారు. హుస్నాబాద్ అభివృద్ధిలో డిగ్రీ కాలేజ్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ కోసం, హుస్నాబాద్ నియోజకవర్గనికి పరిశ్రమలు రావాలని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు రావాలని తద్వారా ఇక్కడి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తపనపడుతున్న ప్రజా నాయకుడికి అరుదైన గౌరవం దక్కింది. సిద్ధిపేట జిల్లా గ్రంధాలయ చైర్మెన్ గా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ పదవి రావడంలో సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



ఏడీఈ సీహెచ్.గంగాధర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-దుబ్బాక

అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ) గా చెరుకూరి గంగాధర్ బుధవారం దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో బాధ్యతల్ని స్వీకరించారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని ఎస్ఈ కార్యాలయం నుంచి దుబ్బాకకు బదిలీపై వచ్చారు.గతంలో ఇక్కడ ఇంచార్జి ఏడీఏగా పనిచేసిన పాండరి ప్రస్తుతం హుస్నాబాద్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఏడీఈ గంగాధర్ కు పలువురు విద్యుత్ శాఖ ఏఈలు రామాంజనేయులు, జయ కృష్ణ, కనకయ్య సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు లింగాల వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బరుపేట భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించిన పక్కీర్ పాషా కుటుంబాన్ని బుధవారం మిరుదొడ్డి మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు లింగాల వెంకట్ రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఈరమైన నర్సింలు, మాజీ ఎంపీటీసీ ఎల్లేషం, యూత్ అధ్యక్షుడు జయ రాజు,నాయకులు నాగరాజు, షాబుద్దీన్,సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

-ఎంఈఓ



నవతెలంగాణ-దుబ్బాక

నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం పాటుపడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ సూచించారు.బుధవారం దుబ్బాక లోని మండల వనరుల కేంద్రంలో ఆయన మాట్లాడారు.మండలానికి ఏడుగురు నూతన ఉపాధ్యాయులు నియామకమైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారిని అభినందించారు.

నేత్రదానం గొప్పది



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో మృతి చెందిన జనార్ధన్ గుప్తకు సంబంధించిన నేత్ర దానం చేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్వర్యంలో నేత్ర కార్యక్రమం బుధవారం చేపట్టారు. నేత్రదానంతో మరో 8 మందికి కంటిచూపు వస్తుందని లైన్స్ క్లబ్ నిర్వాకులు తెలిపారు. మృతుడు జనార్ధన్ గుప్తా కుమారుడు చిరంజీవి చేతుల మీదుగా నేత్రదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రెసిడెంట్ గోలి సంతోష్, నంగునూరు సత్యనారాయణ, పాల్గొన్నారు.

దేవత విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులు



నవతెలంగాణ-వర్గల్

మద్యం మత్తులో దేవత విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని సింగాయపల్లి గ్రామంలో జరిగింది. దేవత మూర్తుల విగ్రహాలను పగలగొట్టిన దుండగులను గౌరారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్ల గజ్వెల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత విద్వేషాలు రెచ్చేగొట్టే విధంగా కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు, ప్రజాలు సామరస్యాన్ని పాటించాలి సూచించారు.

లచ్చపేటలో అన్నప్రసాద వితరణ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులో గల రాజరాజేశ్వర స్వామి దేవాలయం వద్ద బుధవారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి 10 వ, 11 వ వార్డుల కౌన్సిలర్లు బంగారయ్య, నందాల శ్రీజ శ్రీకాంత్ హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో లచ్చపేట మాజీ ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు, రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పలువురు యువకులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు తట్టు నారాయణ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హగ్గెల్లి గ్రామానికి చెందిన సంధ్యరానికి రూ.60,000, కే.రాజుకి రూ.27,500చెక్కులను ఎమ్మెల్యే ఆదేశాలతో అందజేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యే, మండల పార్టీ అధ్యక్షులకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మచ్చేందర్, మాజీ ఎంపీటీసీ రాములు, దత్త రెడ్డి ,శంకర్ యాదవ్ ,కిష్టా రెడ్డి ,రాథోడ్ భీమ్ రావ్ నాయక్, మధు, షకీల్, ముఖీం తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-మునిపల్లి

ఇటీవల ప్రభుత్వం భర్తీ చేసిన ఉపాధ్యాయ నియామకాల్లో భాగంగా నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులు మండలంలోని ఆయా పాఠశాలల్లో బుధవారం విధుల్లో చేరారు. వారికి స్థానిక మండల విద్యాధికారి భీంసింగ్ విధుల్లో చేరేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు అధ్యక్షులు చంద్రమౌళి నాయకులు అశోక్ కుమార్, సిద్దేశ్వర్ కార్యాలయ సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.



కోర్టును వెంటనే ప్రారంభించాలి

- సిబ్బందిని నియమించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం
- చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూప రాణి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలకు మంజూరు అయిన కోర్టును వెంటనే ప్రారంభించాలని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం, ముస్త్యాల నాగేశ్వరరావుతో కలిసి ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు సమస్యల విషయంలో జనగామ, సిద్దిపేట కోర్టులకు వెళ్లే ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం కోర్టును మంజూరు చేయించారని, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో కోర్టుకు అవసరమైన భవన వసతి కూడా కల్పించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ కోర్టుకు అవసరమైన సిబ్బందిని నియమించడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం, స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కోర్టును వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ ఇంచార్జి శివ గారి అంజయ్య పార్టీ పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, నాయకులు బిరెడ్డి ఇన్నారెడ్డి, కందుకూరు సిద్ధి లింగం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

స్నాతకోత్సవాన్ని నర్మెటలో నిర్వహించడం గొప్ప విషయం

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

యూనివర్సిటీ తరహాలో చేపట్టే స్నాతకోత్సవ కార్యక్రమాన్ని మొట్టమొదటగా నర్మెట ఉన్నత పాఠశాల స్థాయిలో నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట ఉన్నత పాఠశాలలో 35వ స్నాతకోత్సవాన్ని చేపట్టారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి హాజరై 2023-24 పదవ తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తల్లిదండ్రులు శ్రద్ధతో విద్యార్థులను క్రమం తప్పకుండా ప్రార్థన సమయానికి పాఠశాలకు పంపాలని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యను అందించడం జరుగుతుందని వివరించారు. విద్యా మంచి క్రమశిక్షణ ఇస్తుందని, ఉపాధిని కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యా అందించాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చదివిస్తే ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామం చేసేదెలా..!

- గూడెంలో నిరుపయోగంగా ఓపెన్ జిమ్ పరికరాలు
- అందుబాటులో పరికరాలు..ఏర్పాటులో అలసత్వం
- అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు.



నవతెలంగాణ-బెజ్జంకి

గత ప్రభుత్వం ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో లక్షలు వెచ్చించి ఓపెన్ జిమ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అధికారులు వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఓపెన్ జిమ్ పరికరాలు గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారాయి. సంబంధిత అధికారులు ఓపెన్ జిమ్ పరికరాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల ఏర్పాటు చేయడంలో అలసత్వం వహించడం వల్లే సామూహిక భవనంలో గత కొన్నేళ్లుగా మూలన మూలుగుతున్నాయని వ్యాయామం చేసేదెలా అంటూ సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు అలసత్వాన్ని వీడి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని గ్రామంలోని యువత విజ్ఞప్తి చేస్తున్నారు.

వినియోగంలోకి తీసుకురండి..

ఓపెన్ జిమ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో పరికరాలు ఉన్నప్పటికీ జిమ్ సెంటర్‌ను ఏర్పాటు చేయకుండా అధికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నిరుపయోగంగా మూలన మూలుగు తున్న జిమ్ పరికరాలను పరిశీలించి వెంటనే స్థల పరిశీలన పూర్తిచేసి గ్రామంలో ఓపెన్ జిమ్ సెంటర్ ను తక్షణమే ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకువచ్చేల అధికారులు చర్యలు చేపట్టాలి.

గ్రామ యువకులు,గూడెం

పోలీసుల షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు



నవతెలంగాణ-మర్కుక్

పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని అక్టోబర్ 21న పురస్కరించుకుని, తెలంగాణ పోలీసులు "ఆన్‌లైన్ షార్ట్ ఫిల్మ్ (ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ) ఫోటోగ్రఫీ పోటీని" నిర్వహిస్తున్నామని బుధవారం మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపారు. అక్టోబర్ 27, 2024లోపు ఈ పోటీలో పాల్గొని, వారి షార్ట్ ఫిల్మ్‌లు , ఫోటోగ్రాఫ్‌లను సమర్పించాలని సూచించారు. పోలీసులకు సంబంధించినది, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూలో ఉండాలి. పోటీల్లో పాల్గొనే వారు వివరాలను నమోదు చేసుకోవాలి. యూనిట్ అధికారులు మొదటి మూడు షార్ట్ ఫిల్మ్‌లను ఎంపిక చేస్తారు. యూనిట్ స్థాయిలో ఫోటోగ్రాఫ్‌లు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేయబడును. యూనిట్ అధికారులు ఎంపిక చేసిన షార్ట్ ఫిల్మ్‌లు, ఛాయా చిత్రాలను ఏడీజీపీ, టీఎస్ఎస్పీ, బిఎస్ఎస్‌లకు పంపాలి, రాష్ట్ర స్థాయి మెరిట్ సర్టిఫికేట్‌ల కోసం మొదటి మూడు ఉత్తమ చిత్రాలను ఛాయాచిత్రాలను ఎంపిక చేస్తారు.

గ్రామీణ మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని అన్ని గ్రామాలలోని మంచినీటి సరఫరా సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ ఇవ్వను న్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా కార్యనిర్వహణ అధికారి గిరిధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శిక్షణా కార్యాక్రమాల్లో భాగంగా మొదటి రోజున హ్యాండ్ పంపుల రిపేరుపై అవగాహన, రెండవరోజున సింగిల్ ఫేజ్ మోటార్ల రిపేర్, మూడవ రోజున పైప్ లైన్ లీకేజి పై అవగాహన, నాలుగవ రోజున ఇంటికి ట్యాప్ కనెక్షన్లు ఇవ్వడం పై అవగాహనను కల్పిస్తూ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజాప రిషత్ అధికారి విజయ లక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మంచినీటి సరఫరా సహాయకులు సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని పెంపొందిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీ ఈ ఈ రాజు, ఏ ఈ ఈ శ్రీధర్, ఎం పీ ఓ ఖలీల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె ఎన్. ఆశాలత



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎన్ ఆశలత కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఐద్వా 5వ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలకు సింగిరెడ్డి నవీన, బొడిగం వరలక్ష్మి, జాలిగపు శిరీష అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆశాలత మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు దూసుకు పోతున్న నేటి సమాజంలో రాజ్యాంగం కల్పించిన హక్కులు కూడా అమలు కావడం లేదని ఫలితంగా మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సరైన ప్రాధాన్యతలు ఇవ్వడంలో వివక్షత చెబుతున్నారని, అనేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 33 శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో కల్పించాలని అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నప్పటికీ కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం దానిని అమలు చేసే దానికోసం కృషి చేయడం లేదని మహిళల హక్కులను కాల రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించాలని, మహిళా హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలను చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభల్లో ఇప్పకాయల శోభ, తాజా మాజీ ఎంపీటీసీ కాముని మంజులత, వరలక్ష్మి, రాజమణి, జ్యోతి, సుజాత, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్లు అమ్ముకుంటున్న గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

ఆరేళ్లుగా తమకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని కోరుతూ పలుమార్లు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ నేటికీ గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం లేదని, మా సిలిండర్లు అమ్ముకుంటున్న మణికంఠ గ్యాస్ ఏజెన్సీ పై సంబంధిత జిల్లా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన చిగురు కనకయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు. దుబ్బాకలోని మణికంఠ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ వారు తమకు ప్రధానమంత్రి ఉజ్వల పథకం ద్వారా కొత్త గ్యాస్ కనెక్షన్ ఇవ్వకుండా ఆరేళ్లుగా తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి తమకు గ్యాస్ సబ్సిడీ పడుతుందన్నట్లుగా లెటర్ వచ్చిందని ఇదే విషయమై గ్యాస్ ఏజెన్సీ మేనేజర్‌ను అడగ్గా ఇవ్వం పో అంటూ తీవ్రంగా దూషించా డని ఆరోపించారు. జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికా రులు తన సమస్యను పరిష్కరించి బాధ్యులైన గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మణికంఠ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ రాజశేఖర్ ను వివరణ కోరగా.. ఉజ్వల పథకం గడువు ముగిసినాక దరఖాస్తు ఇచ్చారని, కనకయ్యను తానేమి దూషించలేదని చెప్పారు.

'ఏటీసీ'లో ప్రవేశాలకు ఈనెల 19 వరకు అవకాశం



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 'టాటా టెక్నాలజీస్ సహకారం'తో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) లో ప్రవేశాల కోసం ఈనెల 19 వరకు అవకాశం ఉందని దుబ్బాక ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ జీ.కనకయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ఏడాది కాల పరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రోగ్రెస్ కంట్రోల్ యానిమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నీషియన్ ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ ట్రేడ్ లకు అలాగే రెండేండ్ల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్స్ సీఎస్సీ మిషన్ టెక్నీషియన్, మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్స్ ట్రేడ్ లకు పదో తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు వెబ్ సైట్ లో గాని, 9849939025 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి లక్ష్యం

- రాడార్ కేంద్రానికి అనుమతి ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజలను తప్పుదోవ పట్టించడమే కేసీఆర్ కుటుంబ లక్ష్యమని ఇందుకు రాడార్ కేంద్ర అనుమతి, గురుకుల వసతి గృహాల అద్దెల చెల్లింపు అంశాలు నిదర్శనంగా నిలుస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పిడిచేడ్, వేముల ఘాట్, పల్లెపహడ్ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్బంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పేరుతో అప్పులపాలు చేసిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. కనీసం పేద విద్యార్థులు విద్యనభ్యసించే గురుకులాల అద్దెలు చెల్లించలేని దుస్థితికి తెచ్చినట్లు నిలదీశారు. అంతేకాకుండా 2017 లో దామగుండం అటవీ ప్రాంతంలో రాడార్ కేంద్రానికి అనుమతి ఇవ్వగా, దేశ రక్షణ తో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని కేటీఆర్ రాద్ధాంతం చేస్తున్నట్లు విమర్శించారు. పర్యా వరణానికి ఎలాంటి హాని కలగకుండా కేంద్రం రాడార్ కేంద్ర ఏర్పాటుకు ముందుకు రాగా, సీఎం రేవంత్ రెడ్డికి ఆ ఘనత, క్రెడిట్ దక్కుతుందనే దురుద్దేశంతో ప్రజలను రెచ్చగొడుతూ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ భాస్కర్, న్యాయవాది అశోక్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ తర్వాతనే ఉద్యోగాల భర్తీ



నవతెలంగాణ-రాయపోల్: రాష్ట్రంలో ఉన్న విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ చేయకుండా జేఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయరాదని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి రామాగౌని రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్ కన్వర్షన్ చేసే వరకు జేఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ చేయకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ల రెగ్యులరైజేషన్ పేరుతో కాలయాపన చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను పక్కనపెట్టి జేఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించడం సబబు కాదని పేర్కొన్నారు. అదే జరిగితే ప్రస్తుతం పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరికీ తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కావున ఆర్టిజన్ కార్మికులందరికీ ముందుగా కన్వర్షన్ చేసి, వారి విద్యా అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని, విద్యుత్ యజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం భోజన విరామ సమయంలో వరంగల్ కార్పొరేట్ ఆఫీస్ ముందు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహా ధర్నాకు ఆర్టిజన్ ఉద్యోగులందరూ యూనియన్లకు అతీతంగా వచ్చి విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.